1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152


# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 18 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 1 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 18 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 1 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## ఖబడ్దార్

వాళ్లను వదిలిపెట్టేది లేదు.. చంద్రబాబు మాస్ వార్నింగ్

డ్రగ్స్ నిర్మూలనకు దేగకన్ను వేశాం

డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం

ఏపీలో ల్యాండ్, శాండ్, డ్రగ్స్ మాఫియా లేకుండా చేస్తాం

పిల్లల భవిష్యత్‌కు డ్రగ్స్, గంజాయి ప్రమాదకరం

**అమరావతి**

రేషన్ బియ్యాన్ని విదేశాలకు అమ్ముతున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. అక్రమార్కులను వదిలిపెట్టేది లేదు.. ఖబడ్దార్ అని హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలనకు దేగకన్ను వేశామని తెలిపారు. డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఏపీలో ల్యాండ్, శాండ్, డ్రగ్స్ మాఫియా లేకుండా చేస్తామన్నారు. పిల్లల భవిష్యత్‌కు డ్రగ్స్, గంజాయి ప్రమాదకరమని సీఎం చంద్రబాబు చెప్పారు. అనంతపురం జిల్లాలో ఇవాళ(శనివారం) సీఎం చంద్రబాబు పర్యటించారు. నెమకల్లులో పెన్షన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి చంద్రబాబు వివరాలు తెలుసుకున్నారు. రాయదుర్గం నియోజకవర్గం, నేమకల్లులో "ప్రజా వేదిక – పేదల సేవలో" కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో నాసిరకం మద్యం తెచ్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. మద్యం పేరుతో వైసీపీ నేతలు విచ్చలవిడిగా దోచుకున్నారని మండిపడ్డారు. బెల్టు షాపులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉచిత ఇసుక విషయంలో ఎవరు అడ్డొచ్చినా ఊరుకోమని అన్నారు. అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. "నేమకల్లు ఆంజనేయస్వామి ఆశీస్సులతో ఏపీని అభివృద్ధి చేస్తా. ల్యాండ్, శాండ్, గంజాయి, రేషన్ బియ్యం మాఫియాలను ఉక్కుపాదంతో అణిచివేస్తా. జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం సాగింది. అన్ని - మిగతా3లో



బురద జల్లడం, పారిపోవడం

## జగన్‌కు అలవాటు

సీట్లు ఇచ్చినా జగన్ ఇంకా తెలుసులేక పోతున్నారు.

జగన్ వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ స్ట్రాంగ్ కౌంటర్

అవినీతి సామ్రాట్ జగన్ ప్రతిభ నేడు విశ్వవ్యాప్తం అయ్యిందన్నారు.

ఏపీ మాజీ సీఎం అవినీతి చేశాడని అమెరికా దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి

వీటి నుంచి డైవర్షన్ చేసేందుకే చౌకబారు విమర్శలు

**విజయవాడ**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్య రంగంలో 52 వేల మందిని నియమించాలంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో బూడిద పంచాయతీలు చేశారు కాబట్టే... ప్రజలు వాళ్లకి బూడిదే మిగిల్చారు అంటూ వ్యాఖ్యానించారు. 11 సీట్లు ఇచ్చినా జగన్ ఇంకా తెలుసులేక పోతున్నారన్నారు. చేస్తున్న విమర్శలు అర్థవంతంగా ఉండాలి కానీ... అర్థరహితంగా ఉండకూడదని హితవుపలికారు. అవినీతి సామ్రాట్ జగన్ ప్రతిభ నేడు - మిగతా3లో

## పవన్ చేసింది కరెక్టే

- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- అవినీతి, అక్రమాలను అడ్డుకుంటే తప్పు ఎలా అవుతుందని
- గత పాలకుల్లో కొంత మంది ఈ అవినీతికి పాల్పడుతున్నారు
- పీడీఎస్ బియ్యం అంశంలో పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహార్ వ్యవహరిస్తున్న తీరు సరైనదే
- భవిష్యత్తులో పారదర్శకంగా.. సమర్థవంతంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు



**విజయవాడ**

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)కు చెందిన బియ్యం స్మగ్లింగ్ వ్యవహారంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జోక్యం చేసుకోవడాన్ని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్వాగతించారు. పీడిఎస్‌పై పవన్ కళ్యాణ్ తీసుకున్న చర్యలు సరైనవేనని ఆమె స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలను అడ్డుకుంటే తప్పు - మిగతా3లో



## ఐదో తేదీన మహా కొత్త సర్కార్ ప్రమాణ స్వీకారం!

డిసెంబర్ 5న మహారాష్ట్ర సీఎం ప్రమాణ స్వీకారం!

బీజేపీ సీనియర్ నేత వెల్లడించినట్లుగా ఇంగ్లీష్ మీడియాలో వార్తలు

సీఎం రేసులో ఫడ్నవీస్ ముందున్నారన్న బీజేపీ సీనియర్ నేత

డిసెంబర్ 5న ఆజాద్ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుందన్న నేత

దేశంలో పింఛను ఎక్కువ ఇచ్చే

## రాష్ట్రం మనదే



- రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తా
- అణగారిన వర్గాలకు అండగా ఉంటాం
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- పెన్షన్ల పంపిణీలో పైసా అవినీతి ఉన్నా ఒప్పుకోను
- నేడు ఏపీలో పెన్షన్ల పంపిణీ
- రేపు ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పంపిణీ
- అనంతపురం జిల్లా నేమకల్లు గ్రామంలో చంద్రబాబు పర్యటన

**అనంతపురం**

దేశంలో పింఛను ఎక్కువగా ఇచ్చేది రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం నేమకల్లులో శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో చంద్రబాబు మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యం. పింఛన్ల కింద ఐదు నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చాం. పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చాం. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించాం. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేశాం. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా. అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేక అభిమానం. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం. ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. రాయదుర్గం ప్రజల్లో - మిగతా3లో



## పోటీ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమతుల్యత పాటించాలి

- సమాఖ్య నిర్మాణంలో, పతి భాగం ప్రతి భాగం దాని గుర్తింపు, అధికార పరిధిని కలిగి ఉండేలా చూసుకోవాలి
- ఒక రాష్ట్రం ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ అధికారులను అరెస్టు చేయాలని నిర్ణయించుకుంటే.. అది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తుంది
- ఈ పోటీ అంశాల మధ్య సమతుల్యతను సాధించేందుకు ఇరుపక్షాల వాదనలు పరిశీలిస్తాం

## మీ అనుమానాలు నివృత్తి చేస్తాం



- కాంగ్రెస్ ప్రతినిధులకు ఈసీ పిలుపు
- ఆ పార్టీ ప్రతినిధి బృందాన్ని డిసెంబర్ 3న తమను కలవాలి
- ఎన్నికలు ప్రతి దశలోనూ పారదర్శకంగా జరిగాయి
- కాంగ్రెస్ ప్రతినిధుల అనుమానాలను వినడంతో పాటు రాతపూర్వకంగా సమాధానం ఇస్తాం"


# దేశంలో పింఛను ఎక్కువ ఇచ్చే రాష్ట్రం మనదే

-మొదటిపేజీ తరువాయి

వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత మాది. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చా అని చంద్రబాబు అన్నారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతాం. రాష్ట్రంలో ఇప్పటికే 198 అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. సిలిండర్‌కు మీరు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నాం. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారు. ఉచిత ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకోనని హెచ్చరించారు. ఏపీలో ఒక రోజు ముందుగానే సామాజిక పెన్షన్లు అందజేశారు. డిసెంబరు 1వ తేదీ ఆదివారం రావడంతో, నేడు నవంబరు 30వ తేదీనే ఇంటింటికీ తిరిగి పెన్షన్లు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లా నేమకల్లులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించారు.

చంద్రబాబు నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి వెళ్లారు. ఆమె కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆమెకు దివ్యాంగ పింఛను రూ.15 వేలు అందజేశారు. అదే గ్రామంలో రుద్రమ్మ అనే వితంతు మహిళ ఇంటికి కూడా వెళ్లి పెన్షన్ అందజేశారు. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... ఇద్దరు మహిళల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందించానని వెల్లడించారు. ప్రజల్లోని ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మెరుగైన పెన్షన్ల ద్వారా వితంతువులు, దివ్యాంగులకు అండగా ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.



"అణగారిన వర్గాలకు అండగా ఉండడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల హామీ మేరకు పెంచిన పెన్షన్లను ఏప్రిల్ నుంచి లెక్కగట్టి ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షన్లను ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. ఇప్పుడు రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. పెన్షన్ల రూపంలో ఈ ఐదు నెలల్లో రూ.18 వేల కోట్లు పంపిణీ చేశాం.

పెన్షన్ మూడు నెలలకు ఒకసారి కూడా తీసుకునే వెసులుబాటు కల్పించాం. పెన్షను లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఈ సౌకర్యం తీసుకువచ్చాం. దేశంలోనే ఎక్కువ పెన్షన్ ఇచ్చే రాష్ట్రం మనదే. పెన్షన్ల పంపిణీలో పైసా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశాను.

పేదలకు అనేక రకాలుగా మేలు చేయాలని ఉంది... కానీ సమస్యలు చాలా ఉన్నాయి. వైసీపీ ఐదేళ్ల పాలనతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. ముందు వాటిని బాగు చేయాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు వివరించారు.

**అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం: చంద్రబాబు**

మీ పంటలకు నీళ్లు ఇస్తానని గతంలో ఇక్కడి రైతులకు హామీ ఇచ్చాను. రాయలసీమను రతనాల సీమగా మార్చుతానని చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచించి ఓటేశారు. అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉంది. రాయదుర్గం అంటే చాలా వెనుకబడిన ప్రాంతం. రాయదుర్గం ప్రాంతం ఎడారిగా మారకుండా చర్యలు చేపట్టాం. రాయదుర్గం ప్రజల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం.

హంద్రీ నీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు చేశాం. ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం.

# పవన్ చేసింది కరెక్టే

-మొదటిపేజీ తరువాయి

ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు. శనివారం విజయవాడలోని నిర్వహించిన సంఘటన్ పర్వ్ 2024 రాష్ట్ర స్థాయి సదస్సులో బీజేపీ నేతలతో కలిసి ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. అంతర్జాతీయ పీడీఎస్ మాఫియాపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఏ మాత్రం తప్పు కాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లోని గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా తనిఖీలు నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో భాగంగా కాకినాడ పోర్ట్‌కు తరలిస్తున్నారని విమర్శించారు.

గత పాలకుల్లో కొంత మంది ఈ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పీడీఎస్ బియ్యం వ్యవహారంపై తాము పలుమార్లు ప్రస్తావించిన విషయాన్ని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. పీడీఎస్ బియ్యం అంశంలో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ వ్యవహరిస్తున్న తీరు సరైనదేనని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు.



పేదలకు అందించే బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

ఈ ఏడాది సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా చాలా తక్కువ సమయంలో.. 11 కోట్ల మంది సభ్యత్వం పొందారని దగ్గుబాటి పురందేశ్వరి వివరించారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 25 లక్షల మంది కొత్తగా బీజేపీలో సభ్యత్వం పొందారన్నారు. అందుకు పార్టీ కార్యకర్తల కృషి ప్రశంసనీయమైనదన్నారు.

కార్యకర్తల కృషి వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. భవిష్యత్తులో పారదర్శకంగా.. సమర్థవంతరంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. బీజేపీకి దేశవ్యాప్తంగా ప్రజల నుంచి మద్దతు పెరుగుతుందన్నారు. హర్యానా, మహారాష్ట్రలలో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేశారు. ఇక జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటింగ్ శాతం భారీగా పెరిగిందని చెప్పారు.

**జగన్ వ్యాఖ్యలపై స్పందించిన పురందేశ్వరి**

అదానీ వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. అదానీతో జగన్ ఒప్పందంపై విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. అదానీతో బీజేపీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈవీఎం టాంపరింగ్ అంటూ బీజేపీపై.. విపక్షాలు కావాలని విమర్శలు చేస్తున్నాయని దుగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు.

# ఆన్‌లైన్‌లో సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ డిజైన్లు

**అమరావతి, నవంబర్ 30:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అత్యంత కీలకమైనదన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీ సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ డిజైన్లపై ప్రజాభిప్రాయం సేకరించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ ఆఫీసుకు సంబంధించిన డిజైన్లను సీఆర్‌డీఏ ఆన్‌లైన్‌లో పెట్టింది. ఆన్‌లైన్ ద్వారా సీఆర్‌డీఏ.. ఓటింగ్ నిర్వహిస్తుంది. రాజధాని నిర్మాణంలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలనే భావనలో భాగంగా ఈ డిజైన్లపై ఓటింగ్‌కు ప్రజలకు అవకాశం కల్పించాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది.

ఈ ప్రాజెక్టు ఆఫీసు ఎలా ఉండాలనే దానిపై నమూనాలను ఓటింగ్ కోసం ఆన్‌లైన్‌లో సీఆర్‌డీఏ ఉంచింది. అందుకోసం 10 డిజైన్లను సీఆర్‌డీఏ ఆన్‌లైన్‌లో ఉంచింది. తమకు నచ్చిన డిజైన్‌పై క్లిక్ చేసి ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఆర్‌డీఏ విజ్ఞప్తి చేసింది. ఈ ఓటింగ్ ప్రక్రియ డిసెంబర్ 6వ తేదీ వరకూ ప్రజలకు అందుబాటులో ఉంచుతామని శనివారం సీఆర్‌డీఏ విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది.

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఇటీవల కొలువు తీరిన తర్వాత.. రాజధాని అమరావతి పనులకు మళ్లీ పూర్వ వైభవం సంతరించుకుంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలు సంస్థలకు భూముల కేటాయింపుపై శుక్రవారం సబ్ కమిటీ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో రాజధానిలో పనులు జనవరి నుంచి ప్రారంభమవుతాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ





ప్రకటించారు.

అయితే గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి రాజధాని ఎంపిక.. రైతుల నుంచి భూముల సేకరణ తదితర అంశాల్లో సీఆర్‌డీఏ కీలకంగా వ్యవహరించిందన్న సంగతి అందరికి తెలిసిందే. ఇంతలో ఎన్నికల్లో రావడంతో.. వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటయింది. ఆయన పాలనలో రాష్ట్రానికి మూడు రాజధానులంటూ కీలక ప్రకటన చేశారు. దీంతో రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రజలు, రైతులు ఆందోళనలు ఏళ్లకు ఏళ్లు సాగాయి. వారంతా నిరసనలు, దీక్షలు, ఆందోళనలు, పాదయాత్రలు సైతం చేపట్టారు. కానీ వైఎస్ జగన్ మాత్రం స్పందించ లేదు. వారి మాటకు కనీస విలువ కూడా ఇవ్వలేదు.

ఇంతలో మళ్లీ ఎన్నికలు రావడంతో... చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో రాజధాని అమరావతిలో అభివృద్ధి మళ్లీ పరుగందుకుంది. అదీకాక రాజధాని అమరావతి అంటే పీపుల్స్ క్యాపిటల్ అని రాజధాని ఎంపిక సమయంలో సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో రాజధాని నిర్మాణంలో ప్రతి అంశంలో వివాదాలకు తావు లేకుండా ప్రజలకు అన్ని విషయాలు తెలియాలనే విధంగా చంద్రబాబు ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

## ఖబడ్దార్..

-మొదటిపేజీ తరువాయి

వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏపీపై రూ. 10లక్షల కోట్లు అప్పులు చేశారు. ఇష్టానుసారం అప్పుల పాలు చేసి.. ఏపీని దివాలా తీయించారు. ఈనెల వేతనాలు ఇస్తామా అనే భయం కలుగుతోంది. అయినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చాం. భూకబ్జాదారులను ఉపేక్షించేది లేదు. బెల్టు షాపులు పెడితే నేను కూడా బెల్టు తీస్తా. గతంలో ఇసుక మాఫియాతో వేల కోట్లు దోపిడీ చేశారు. మీరు ఇసుక తీసుకెళ్లేటప్పుడు అడ్డుకుంటే తిరగబడండి. ఎక్కడ ఇసుక దొరికినా స్వేచ్ఛగా తీసుకెళ్లండి. విశాఖను వైసీపీ ప్రభుత్వం గంజాయి రాజధానిగా మార్చారు. గంజాయి విక్రయించే వారికి అదే చివరి రోజు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## బురద జల్లడం, పారిపోవడం జగన్‌కు అలవాటు



-మొదటిపేజీ తరువాయి

విశ్వవ్యాప్తం అయ్యిందన్నారు. ఏపీ మాజీ సీఎం అవినీతి చేశాడని అమెరికా దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయని.. వీటి నుంచి డైవర్షన్ చేసేందుకే చౌకబారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎంగా మీడియా ముందుకు వచ్చి సమాధానాలు చెప్పలేని వ్యక్తి జగన్ అని అన్నారు. ప్రతిపక్షంలో వచ్చాక మాట్లాడితే మీడియా ముందుకు వచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. "నా మంత్రిత్వశాఖపైనా అనేక అసత్యాలు ప్రచారం చేశారు. వాటి పై చర్చకు రండి అని సవాల్ చేస్తే పారిపోతున్నారు. బురద జల్లడం, పారిపోవడం జగన్‌కు అలవాటుగా మారింది. మొన్నటి వరకు బూడిదను దోచుకున్నారు.. ఇప్పుడు మా పై ఆ బూడిద వేయాలని చూస్తున్నారు" అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**ఇకపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి...**

ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోయిన బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుందని స్పష్టం చేశారు. ఒక రెండు శాతం మందికి సాయం అందలేదని చెబుతున్నారని.. మరోసారి సర్వే చేసి బాధితులకు అందేలా చూస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రహదారులు, మంచినీటి సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాలపై ఈ సమావేశంలో చర్చ జరిగిందన్నారు. ఎ.కొండూరులో సురక్షితమైన మంచి నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ప్రాంత ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని.. వ్యవసాయం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపైనా చర్చించినట్లు చెప్పారు. తారకరామా ఎత్తిపోతల పథకం, చెరువులకు పడిన గండ్లు పూడ్చే అంశాలపై దృష్టి పెట్టాలని చెప్పామన్నారు. పంట నష్టపోయిన వారికి పరిహారం, ఫసల్ భీమా యోజన కింద వారి వాటా చెల్లించేలా చూస్తామన్నారు. పత్తి, ధాన్యం, ఇతర ప్రధాన పంట ఉత్పత్తులు సేకరణలో నిర్లక్ష్యం వద్దని.. తేమ శాతం ఎక్కువ ఉన్నా ఒక్క రైతు కూడా వెనక్కి వెళ్లకుండా కొనుగోలు చేయాలన్నారు. రవాణా, గన్నీ బ్యాగ్స్ విషయంలో రైతులు ఇబ్బందులు పడకూడదని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు, టూరిజం అభివృద్ధి వంటి అంశాల పై చర్చ చేశామని చెప్పారు. అధికారులు కూడా వీటిపై సానుకూలంగా స్పందించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో కేంద్రం ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన నిధులు మళ్లించారని ఆరోపించారు. లబ్ధిదారుల పేరుతో జగన్ ప్రభుత్వం భూములు తీసుకుని వారిని ఇబ్బందులు పెట్టిందన్నారు. మూడు సంవత్సరాల మారిటోరియం ఇచ్చేలా బ్యాంకులతో మాట్లాడుతున్నామని తెలిపారు. విజయవాడ వంటి నగరంలో విశాలమైన మైదానం లేకుండా పోయిందన్నారు. ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసేలా కళాశాల గ్రౌండ్‌లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లాల విభజన తరువాత కొత్త ఎన్టీఆర్ జిల్లాలో ఒక్క డి.ఆర్.సి మీటింగ్ మాత్రమే జరిగిందని.. ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎప్పటికప్పుడు సమీక్ష చేసి ఎన్టీఆర్ జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, నిధులతో యువతను ప్రోత్సహిస్తామని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## జగన్ అంతటి ఘనుడు ..
## మంత్రి నిమ్మల షాకింగ్ కామెంట్స్

పశ్చిమగోదావరిజిల్లా: ఆర్థిక నేరాల్లో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన ఘనుడు వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి అని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఇవాళ(శనివారం) సీఎం సహాయ నిధిలో భాగంగా రూ .13 లక్షల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జగన్ ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దుచేశారని ధ్వజమెత్తారు. పేద, మధ్యతరగతి రోగులకు వైద్యాన్ని దూరం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు లోటును 2014 -19 ఐదేళ్లలో మిగులు విద్యుత్‌గా మార్చిన ఘనత చంద్రబాబుది అని ప్రశంసించారు . గత చంద్రబాబు పాలనలో విద్యుత్ చార్జీలను పెంచకపోవడమే కాకుండా నాణ్యమైన విద్యుత్తును అందించామని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో సంపద సృష్టించి ఉంటే తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను ఎందుకు పెంచారని ప్రశ్నించారు. ప్రజలపై సర్ చార్జీల భారం మోపారని మండిపడ్డారు.జగన్ పాలనలో డిస్కంలపై రూ. 18 వేల కోట్లు బకాయిల భారం మోపారని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

## పవన్ కల్యాణ్ ఫొటో ఎందుకు పెట్టరు?
## జగ్గయ్యపేటలో టీడీపీని నిలదీసిన వైసీపీ కౌన్సిలర్!



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోపై ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట కౌన్సిల్ సమావేశంలో వాడీవేడీ జరిగింది. కౌన్సిల్ హాలులో పవన్ కల్యాణ్ ఫొటో ఎందుకు పెట్టలేదని వైసీపీ కౌన్సిలర్ నిలదీశారు. దీంతో ఆయనపై టీడీపీ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగడంతో కౌన్సిల్ సమావేశం రసాభాసాగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగ్గయ్యపేట కౌన్సిల్ హాలులో మాజీ సీఎం వైఎస్ జగన్ ఫొటోను తీసేసి, చంద్రబాబు నాయుడు ఫొటోను ఏర్పాటు చేశారు. కానీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోను మాత్రం పెట్టలేదు. దీనిపైనే ఇవాళ జరిగిన కౌన్సిల్ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్ మనోహర్ ప్రశ్న లేవనెత్తాడు. దీనిపై టీడీపీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఫొటో ఎప్పుడు ఏర్పాటు చేయాలో మేం చూసుకుంటాం.. మీకెందుకు అని వైసీపీ కౌన్సిలర్‌పై టీడీపీ కౌన్సిలర్లు ఎదురుదాడికి దిగారు. టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం నెలకొంది. సమావేశం రసాభాసగా మారుతుండటంతో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మధ్యలోకి వచ్చారు. ప్రోటోకాల్ ప్రకారం ఫొటోలను ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో ఇరు పక్షాల నేతలు సైలెంట్ అయ్యారు.



**సమాచారశాఖలో 40 ఏళ్లకు పైగా సర్వీసు చేసిన డిఐపిఆర్ఓ గ్రేస్ లినోరా ఉద్యోగ విరమణ** 4


షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం


# మొన్న వై పాలెం.... నేడు పెద్ద దోర్నాల

వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి పై ఫిర్యాదులకు అమరావతికి పయనం

పెద్దదోర్నాల నుండి 60 వాహనాలలో

టిడిపి కేంద్ర కార్యలయానికి తరలిన నాయకులు, కార్యకర్తలు

నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పార్టీకి ద్రోహం చేస్తున్నాడని ఫిర్యాదులు

తెలుగుదేశంతో జత కట్టిన జనసేన నాయకుల, కార్యకర్తలు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 30)
యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీలో రగులుతున్న వర్గ పోరు తారా స్థాయికి చేరుకుంది. పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం జెండే ప్రాణంగా భావించిన తెలుగు తమ్ముళ్ళు నియోజకవర్గ ఇన్ చార్జి ధమన నీతికి వ్యతిరేకంగా కదం తొక్కారు. గత వారంలో యర్రగొండపాలెం మండలం నుండి దాదాపు 50 వాహనాలలో టిడిపి కేంద్ర కార్యలయానికి వెళ్ళి గూడూరి ఎరిక్షన్ బాబు సాగిస్తున్నా అవినీతి కార్యకలపాల పై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అదే విధంగా శనివారం పెద్దదోర్నాల మండలం నుండి కూడా ఎరిక్షన్ బాబు పొకడ నచ్చక ఆయనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీనే ప్రాణంగా భావించే వివిధ కులాలలకు చెందిన వారు జంగు సైరన్ ఊది యర్రగోండపాలెం నియోజకవర్గాన్ని కాపాడండి, తెలుగుదేశాన్ని రక్షించండి అనే కొత్త నినాదంతో అధిష్టాణానికి విన్నవించుకునేందుకు తండోపాతం డాలుగా తరలి వెళ్ళారు. గత ఐదేళ్ళుగా వైసిపి అరాచకాలకు, ఆ పార్టీ అణచివేతలకు టిడిపి జెండా పట్టేందుకు భయపడి పోయిన తెలుగు తమ్ముళ్ళు ,కూటమి ప్రభుత్వం

4

# సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందించాలి

## ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)
కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయడంతో పాటు సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అధికారులు అందించాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి






అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) ,ఏపీ 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ అధ్యక్షతన వివిధ ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తో కలసి జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్‌గంగాడ సుజాత, ఒంగోలు, కనిగిరి, గిద్దలూరు, సంతనూతల పాడు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, బి.ఎన్. విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఎం.పి.పి.లు, జడ్పిటి సి లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుచున్న జాతీయ ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషన్ కార్యక్రమం, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన – టిడ్కో గృహాల నిర్మాణం పథకాల కింద పేదలకు గృహాల మంజూరు, అమృత్ 1, అమృత్ 2 పథకాల ద్వారా ప్రజలకు త్రాగునీటి పథకాలు అమలు, స్వయం సహాయక బృందాలలో " లాక్ పతి దీదీ" లక్ష్యాలను, గ్రామాలలో నానో యూరియా పిచికారీ చేయడానికి స్వయం సహాయక బృందాలకు (తరువాయి 4లో...)

# అత్యధిక పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 30)
దేశంలో అత్యధిక పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా, కొండపి నియోజక వర్గం, కొండపి మండలం, నెన్నూరుపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఫించన్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక్క సంతకంతో పింఛను రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు నెలలు తీసుకోకపోయినా తర్వాత నెలలో 3 నెలల ఫించన్ ఒకేసారి తీసుకునేలా వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 86 వేల 34 మందికి ఈ రోజు 122 కోట్ల 22 లక్షల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండపి మండలంలో 6,268 మందికి 2 కోట్ల లక్షల 80 వేల రూపాయలు, నెన్నూరుపాడు గ్రామంలో 241 మందికి 10.20 లక్షలు రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన వారందరికీ త్వరలో ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేస్తామన్నారు. నూతన పింఛన్లు జనవరి నుంచి మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. పింఛన్లు తొలగించామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అర్హులైన వారందరికీ ఫించన్ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత ఐదు ఏళ్ళ పాలనలో అన్ని కార్పొరేషన్లు నిర్వీర్యం అయ్యాయని, కార్పొరేషన్ల ద్వారా త్వరలో అర్హులందరికీ స్వయం ఉపాధికి రుణాలు అందిస్తామని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట (తరువాయి 4లో...)

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ బిజినెస్ ఎక్స్‌పో

## ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్









(షణ్ముఖ వెలుగు, విజయవాడ, నవంబర్ 30)
ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అండగా ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ బిజినెస్ ఎక్స్‌పో ఉందని ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ శిద్దా సుధీర్‌కుమార్ అన్నారు. శనివారం విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన (తరువాయి 4లో...)

# మా వ్యాపార లావాదేవీలలో బాలినేని కుటుంబానికి ఏ సంబంధం లేదు

## ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)
తనకు డాక్టర్ అశోక్ బాబు మధ్య భూ వ్యాపార లావాదేవీలు తప్పా ఎటువంటి రాజకీయం వ్యవహారాలు లేవని మా వ్యాపార లావాదేవీలలో బాలినేని కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని బాలినేని ప్రణిత్‌రెడ్డి పై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తున్నట్లు ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి తెలిపారు. బాలినేని ప్రణీత్‌రెడ్డి పై చేసిన అసత్య ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలోని ఎంసీఏ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో చిన్నగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ యాదాల అశోక్‌బాబు తాను కలిసి రూ.25 లక్షలు పెట్టి ఇసుక ల్యాండ్ కొన్నామని, ల్యాండ్ తాలూకా నాకు 18 లక్షలు అశోక్ బాబు ఇచ్చారని తెలిపారు. పొలం కొన్న కొన్నిరోజులకు ఇసుక ల్యాండ్ జేపీ వాళ్లకు ఇవ్వడంతో నా డబ్బులు నాకు వెన్నక్కి ఇవ్వాలని అడగగా 18 లక్షలలో 10 లక్షలు ఇచ్చాన్నాని మిగిలిన 8 లక్షలు ఇస్తానని తెలపడం జరిగిందని తెలిపారు.ఇటీవల తాలూకా స్టేషన్ లో పిర్యాదు చేయగా నేను సీఐ గారి దగ్గరకు వెళ్లి జరిగిన విషయం చెప్పగా సివిల్ పంచాయతీ కాబట్టి మీరు బయట సెటిల్ చేసుకోవాలని చెప్పడం జరిగిందని అందుకు అశోక్ బాబు 8 లక్షల తాలూకా అగ్రిమెంట్ చేపించి నాకు అగ్రిమెంట్ మీద సంతకం పెట్టమని పంపగా ఇంకో కాపీ కూడా ఇవ్వమని అడగడం జరిగిందని అందుకు అశోక్ బాబు ఇవ్వను సంతకం పెట్టు ఆ అగ్రిమెంట్ నా దగ్గర ఉంటుందని అనడంతో నేను సంతకం పెట్టలేదని తెలిపారు. కావాలని మళ్ళీ నిన్న బాలినేని ప్రణిత్ రెడ్డి, నా పై తప్పుడు ఆరోపణలు చేస్తూ మళ్ళీ పిర్యాదు ఇవ్వడం జరిగిందని, ఈ పిర్యాదులో ఎటువంటి నిజం లేదని మా ఇద్దరి మధ్య జరిగిన వ్యాపార లావాదేవీలలో బాలినేని ప్రణీత్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని అయన పై చేసిన అసత్య ఆరోపణల వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే టిక్కెట్టు ఇప్పించే స్థాయి నాది కాదని, ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయి అతని కాదని అన్నారు. బాలినేని కుటుంబంతో ఎంతో మంది రాజకీయంగా తిరుగుతారని, కేవలం కావాలని వారి పై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని అన్నారు. బాలినేని కుటుంబం ఆయనకు జడ్పిటిసి టికెట్ ఇచ్చిందని గుర్తు చేశారు.నాకు ల్యాండ్ తాలూకా కాకుండా వీడిగా ఒక్క రూపాయి అయినా ఇచ్చినట్లు నిరూపించాలని నేను నా కుటుంబం ఏ దేవుడు వద్దకు వచ్చేనా ప్రమాణం చేయడానికి సిద్ధమని , అశోక్ బాబు వారి కుటుంబంతో కలిసి (తరువాయి 4లో...)

## మా వ్యాపార లావాదేవీలలో బాలినేని కుటుంబానికి ఏ సంబంధం లేదు

అయన ఇష్ట దేవుడు వద్దకు ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు . కేవలం కావాలని బాలినేని కుటుంబాన్ని మా వ్యాపార లావాదేవీల మధ్యలోకి తీసుకుని వచ్చారని అలా వాళ్ళను తీసుకురావటం మంచి పద్ధతి కాదని బాలినేని ప్రణత్ రెడ్డి పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.. లేకపోతే పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.ఆయనకు ఇవ్వవలసిన 8 లక్షల తాలూకా ఇవ్వడానికి సిద్ధమని, బాలినేని ప్రణీత్ రెడ్డి పై చేసిన ఆరోపణలను కూడా వెనక్కి తీసుకోవాలని తెలిపారు .డాక్టర్ అశోక్ బాబు బాలినేని కుటుంబం ద్వారా రాజకీయాలలో ఎదిగి వారిపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయటం మంచి పద్ధతి కాదని వారి కుటుంబంపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని కోరారు.

## సమాచారశాఖలో 40 ఏళ్లకు పైగా సర్వీసు చేసిన డిఐపిఆర్ఓ గ్రేస్ లినోరా ఉద్యోగ విరమణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

ప్రకాశం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిఐపిఆర్ఓ)గా పనిచేస్తున్న కె గ్రేస్ లినోరా శనివారం ఉద్యోగ విరమణ చేశారు. సమాచార పౌర సంబంధాలశాఖలో 40 సంవత్సరాల ఏడు నెలలకు పైగా ఆమె పనిచేశారు. గుంటూరు జిల్లాలో వివిధ హోదాలలో పని చేసిన ఆమె 2019లో ప్రకాశం జిల్లాకు బదిలీపై వచ్చారు. సుదీర్ఘకాలం గుంటూరు జిల్లాలో పనిచేసిన ఆమె క్రమశిక్షణ, చిత్తశుద్ధి గల అధికారిణిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యమంత్రి, ఇతర విఐపిల కార్యక్రమాల సందర్భంగా పబ్లిక్ అడ్రస్ సిస్టం నిర్వహణలో సమర్థవంతమైన అధికారిణిగా పలువురు కలెక్టర్ల నుంచి ప్రశంసలు అందు కున్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రకాశం భవనంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన పి వేణుగోపాల్‌రెడ్డి, డిపిఆర్ఓ రమేష్, డివిజనల్ పీఆర్ఓ దుర్గాప్రసాద్, రిటైర్డ్ డీఈఐఈ రమణమూర్తి, జిల్లాలోని సమాచార శాఖకు చెందిన వివిధ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ బిజినెస్ ఎక్స్‌పో

ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిజినెస్ ఎక్స్ పో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీ కమిషనర్ యువరాజ్, ఏ.పి.ఐ.ఐ.సి.వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ అభిషిక్త్ కిషోర్, జ్యోతి గ్రానైట్ మేనేజింగ్ డైరక్టర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ జోనల్ చైర్మన్ శిద్దా సుధీర్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక బిజినెస్ ఎక్స్పో పాల్గొన్న గౌరవ అతిథులకు శుభాకాంక్షలు తెలిపారు.ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు,వ్యాపార వేత్తలను అండదండలుగా ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుందనని అందుకు ఉదాహరణ గా విజయవాడ లో బిజినెస్ ఎక్సపో కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు. గతంలో కూడా వ్యాపార వేత్తలకు ఉపయోగ పడే విధంగా జి.ఎస్.టీ అవగాహన సదస్సు ఒంగోలు లో నిర్వహించామని గుర్తు చేశారు. నూతన ప్రభుతం వచ్చిన తరువాత వ్యాపార పరిస్థితి లో మార్పులు వచ్చాయని వచ్చిన మార్పులు,నూతన పారిశ్రామిక విధానం వ్యాపార వేత్తలకు, పారిశ్రామిక వేత్తలకు అర్థం అయ్యే విధంగా ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేస్తుంది అని శిద్దా సుధీర్ కుమార్ తెలిపారు. డిజిటల్ విప్లవం మరియు ఎ.ఐ. సాంకేతిక స్మార్ట్ డిజిటలైజెన్ విప్లవం కారణంగా అంతర్జాతీయ వ్యాపార అవకాశాలు మెండుగా వున్నాయని,ముఖ్యంగా పర్యావరణం కాపాడటం పారిశ్రామిక వేత్తలు చొరవ చూపాలని అన్నారు. వ్యాపారం విస్తరించే క్రమంలో నైపుణ్యంతో కూడిన శ్రామిక శక్తి అవసరం అని కంపెనీ వృద్ధి కోసం మనం నిత్యం నైపుణ్య శక్తి కొరత పై దృష్టి పెట్టాలని అన్నారు.వ్యాపార అభివృద్ధి కి సాంకేతిక,శ్రామిక శక్తి రెండూ అవసరం అని ఇందుకు పరిశ్రమ యాజమాన్యం ప్రపంచంలో వున్న పారిశ్రామిక విధానాలను వాటి మార్పులు గమనించి ముందుకు పోవాలని అన్నారు.కొత్తగా వచ్చిన ప్రభుత్వం నుండి నూతన పారిశ్రామిక విధానం మనకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నట్లు శిద్దా సుధీర్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన వ్యాపార విధానం కారణంగా ఆంధ్రప్రదేశ్ లో వ్యాపార అభివృద్ధి కి అవకాశాలు వున్నాయని ఇందుకు బిజినెస్ ఎక్స్పో మరింత ఉపయోగ పడుతుందని సుధీర్ కుమార్ వివరించారు.సుమారు 160 స్టాల్స్ ఇక్కడ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఔత్సాహిక పారిశ్రామిక,వ్యాపార వేత్తలకు శిద్దా సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు.ఎక్స్పో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శిద్దా సుధీర్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు అనంతరం శిద్దా సుధీర్ కుమార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో కలసి స్టాల్స్ ను పరిశీలించారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతి నిధులు శిద్దా సుధీర్ కుమార్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జ్యోతి గ్రానైట్ సిఓఓ శివ రామ్, కుమార్ పంప్స్ ఇండస్ట్రీ మేనేజింగ్ డైరక్టర్ కొత్త సుబ్రమణ్యం, సిడ్బీ జనరల్ మేనేజర్ చంద్ర మౌళి, చాంపియన్ ఇన్ఫ్రా టెక్ చైర్మన్ సూరపనేని సుధాకర్ రావు,బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీ మేనేజింగ్ డైరక్టర్ శేష సాయి, ఏ.పి ఎం.ఎస్ ఎమ్.ఈ గౌరవ చైర్మన్ బాయన సత్యనారాయణ, కీర్తి బిల్డింగ్ సిస్టమ్ జనరల్ మేనేజర్ డివిఎల్ నరసింహం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ బి రాజశేఖర్, కోశాధికారి ఎస్ అక్కయ్య నాయుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొన్న వై పాలెం....నేడు పెద్ద దోర్నాల



వచ్చాక కూడా నియోజకవర్గ ఇన్ చార్జి ఒంటెద్దు పోకడలకు విసిగిపోయి తమ గోడు విన్నవించుకునేందుకు టిడిపి కేంద్ర కార్యలయంలోని పెద్దల వద్దకు యర్రగొండపాలెం పంచాయితిని తీసీకువెళ్ళారు. శనివారం పెద్దదోర్నాల మండలంలోని టిడిపి శ్రేణులు నియోజకవర్గంలో టిడిపి నియోకవర్గ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు స్వార్ధ రాజకీయాలకోసం పార్టీ జెండా మోసి, పార్టీ అధికారంలోకి రావడం కోసం కష్టపడిన కార్యకర్తలకు చేస్తున్న అన్యాయం పై పార్టీ పెద్దలకు ఫిర్యాధు చేసేందుకు వెళ్ళడం చర్చాంశనీయంగా మారింది.

**డాక్టర్ మన్నే లేకుంటే పార్టి మనుగడ ఎలా**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి యర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపికి చిరునామగా మారిన ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర లేని తెలుగుదేశం పార్టిని నియోజక వర్గ ప్రజలు ఊహించలేని పరిస్దితి ప్రస్తుతం నెలకొంది. కీర్తీ శేషులు వేగినాటికోటయ్య ఆశయ స్పూర్తితో రాజకీయాలలోకి వచ్చిన మన్నే రవీంద్ర వైద్య వృత్తిలో కోనసాగుతునే తెలుగుదేశంపార్టీ అభ్యున్నతికి కృషి చేసిన విషయం అందరికి తెలిసిందే. నియోజకవర్గంలోనే కాకుండా పక్కనియోజక వర్గాలయిన మార్కాపురం,దర్శి నియోజకవర్గాలలో ఆయన టిడిపి కోసం పని చేసిన విషయం అందరికి తెలిసిందే.

**మా డాక్టర్ ను ఎందుకు దూరం పెట్టారు.**

యర్రగొండపాలెం నియోజకవర్గంగా రూపాంతరం చెందినప్పటినుండి నిత్యం వైద్య వృత్తిలో బిజిగా ఉన్నా తెలుగుదేశం పార్టియే ప్రాణంగా జీవించే మన్నే,పార్టికోసం చేసిన కృషి తెలంగాణ,ఆంధ్రా రాష్ట్రాలలో సుపరిచితమే.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్ప టినుండి నియోజకవర్గంలో జరిగే ఏ కార్యక్రమానికి కూడా ప్రముఖ వైధ్యులు మన్నేరవీంద్రను దూరంగా పెట్టడంలో ఆంతర్యం ఎమిటో అర్ధం కాని విషయం.గత వైసిపి ప్రభుత్వంలో సైతం రెండు పర్యాయాలు మేజర్ పంచాయితిలో తెలుగుదేశం జెండా ఎగరడంలో వైధ్యులు మన్నే కీలకపాత్ర పోషించడం అందరికి తెలిసిందే.త్వరలో జరగబోయే స్ధానిక సంస్ధ ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఆయా గ్రామాలలో ఎగరాలంటే ప్రజల నాడి తెలిసిన వైధ్యులు మన్నే కృషి తప్పనిసరి.

## సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు అందించాలి

సబ్సిడీతో డ్రోన్ లు మంజూరు, లక్ష్యాల పురోగతి పై శాఖల వారీగా సమీక్షించడం జరిగింది. ఈ సమావేశాలలో పాల్గొన్న 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, బి.ఎన్. విజయకుమార్, వివిధ ప్రజా ప్రతినిధులు వివిధ అంశాలను ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 40 రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన నిధులను మండలాలకు, గ్రామాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే సి సి రోడ్డు లు, మురుగు నీటి కాలువల నిర్మాణం, తదితర అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశించిన లక్ష్యం మేరకు పుర్తిచేసేలా అధికారులు పని చేయాలన్నారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. జిల్లాలో జల జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలు, కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎంపి ల్యాడ్స్ కింద మంజూరయ్యే పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసే అంశం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వివిధ పథకాల కింద చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి, చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. జిల్లాను ప్రగతి పథంలో నడిచేలా శాసన సభ్యులతో కలసి సమన్వయంతో పని చేస్తామన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) ,ఏపీ 20 సూత్రాల కార్యక్రమాల అమలు సమావేశంలో జిల్లాలో కేంద్ర ప్రాజెక్టులకు సంబంధించి అమలు జరుగుచున్న కార్యక్రమాలు, పనుల పురోగతి గురించి చర్చించడం జరిగిందన్నారు.జాతీయ రహదారులకు సంబంధించి తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 2014-19 కాలంలో మంజూరు కాబడి పెండింగ్ లో వున్న సుమారు 27 వేల గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లా లోని అన్నీ నియోజక వర్గాల్లో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేపట్టిన తాగునీటి పథకాలు త్వరితగతిన పూర్తీ చేసేలా చర్యలు చేపట్టేలా చర్చించడం జరిగిందన్నారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద జిల్లా లో జరుగుచున్న సిసి రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలు త్వరగా పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో సూర్య ఘర్ పథకం పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. భారత దేశంలో అత్యధిక మొత్తంలో ఫింఛన్ ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం, ఆభివృద్ధి కార్యక్రమాల లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ, జల జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులను సత్వరమే పూర్తిచేసి ప్రజలకు అవసరమైన తాగునీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పీఎం గ్రామీణ సడక్ యోజన కింద చేపట్టిన రహదారులను వెంటనే పుర్తిచేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఒంగోలు నగరానికి పశ్చిమ వైపు బైపాస్ రహదారి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం వుందన్నారు. స్వయం సహాయక బృందాలలో " లాక్ పతి దీదీ" లక్ష్యాలను అందుకోవడం శుభపరిణామం, ఇంకా మరింత మందిని లాక్ పతి దీదీలు గా మార్చి పేదరికాన్ని తగ్గించాలని చెప్పడం జరిగింది. రాబోయే సంవత్సరానికి కనీసం 2.50 లక్షల మంది ప్రకాశం జిల్లాలో మందిని లాక్ పతి దీదీలుగా తయారు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గ్రామాలలో నానో యూరియా పిచికారీ చేయడానికి స్వయం సహాయక బృందాలకు " డ్రోన్ " లను 8 లక్షల వరకు సబ్సిడీకి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నందున రాబోయే ఆర్థిక సంవత్సరంలో కనీసం ప్రతి గ్రామ పంచాయితీలో ఒక డ్రోన్ అందుబాటులోకి తేవడానికి ప్రణాళికలు సిద్ధ చెయ్యాలని అధికారులకు సూచించారు. పీఎం సూర్య ఘర్ " పథకం మ కింద జిల్లాలో 2026 - 27 నాటికి కనీసం 5 లక్షల ఇండ్లకు సోలార్ ప్లాంట్ లు అమర్చేలా ప్రజలను ప్రోత్సహించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఒంగోలు నగరానికి పశ్చిమ వైపు బైపాస్ రహదారి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపాలన్నారు. అమృత్ పథకం కింద చేపట్టిన పనులు పూర్తి చేసినట్లయితే ఒంగోలు నగరానికి ప్రతి రోజు తాగునీరు ఇవ్వవచ్చని అన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ మాట్లాడుతూపేర్నమిట్ట వద్ద గల చెరువును అమృత్ పథకంలో చేర్చాలని, అలాగే గుండ్లకమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ సంబంధించి రెండు మోటార్లు పనిచేయడం లేదని, కొత్త మోటార్లు ఏర్పాటుచేయాలన్నారు. కనిగిరి ఎమ్మెల్యేడా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మాట్లాడుతూ, ఎన్.హెచ్ 565 జాతీయ రహదారిలో మగ్గంపల్లి వద్ద లైట్స్ పనిచేయడం లేదని, ప్రమాదాలు జరుగుచున్నవని, లైట్లు వేయాలని కోరారు. తాగునీటి పథకాలకు సంబంధించిన కొత్త పైప్ లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాల్సిన అవసరం ఉందన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గిద్దలూరు పట్టణానికి సంబంధించి బై పాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం వుందని కమిటీ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పరిషత్ సి.ఈ. ఓచిరంజీవి, సి.పి.ఓ వెంకటేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ







ప్రకారం పింఛన్లు పెంచి ఇస్తున్నాం, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందిస్తున్నాం. పేదలకు ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాం, ఆరోగ్యశ్రీ వర్తించన వారికి సీఎం ఆర్.ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. నెన్నూరుపాడు గ్రామంలో 2014 - 19 లోనే సిసి రోడ్లు, లైట్లు వేయించాం, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. మర్రిచెట్లపాలెం, ఉప్పల పాలెం కలుపుతూ రోడ్లు వేయించాను. అన్నీ మన హయాంలో వేసినవే. కొండపి నియోజకవర్గానికి సాగర్ నీరందిస్తామని...వచ్చే వేసవిలో పనులు ప్రారంభిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీ లక్ష్మా నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి శ్రీ అర్జున్ నాయక్, మండల పరిధిలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లను పంపిణి



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, నవంబర్ 30)**

త్రిపురాంతకం పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన దుప్పట్లు, కార్పెట్ ల పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణి చేశారు. అత్యున్నత విద్యా ప్రమాణాలతో కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకుందని, ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిడోలా బాలవీరాంజనేయ స్వామి మన నియోజకవర్గంలోని వసతి గృహాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. వసతి గృహాలలో రానున్న రోజులలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకుంటామని, ఉపాధ్యాయులు విద్యార్థులను అత్యున్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని తెలిపారు. కార్యక్రమంలో త్రిపురాంతకం మండల స్థాయి అధికారులు, ఎంఆర్వో శ్రీనివాసరావు, ఎంపిడిఓ రాజ్‌కుమార్, ఎంఈవో, అధికారులు, ఉపాధ్యాయులు, టీడీపీ కూటమి నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసిన బీసీ జేఏసీ బృందం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, నవంబర్ 30)**

మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసి మార్కాపురం పట్టణంలోని బీసీ హైస్కూల్ స్థాయి బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ, బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ జేఏసీ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రంగనాయకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ రజక వాసర్ సొసైటీ డైరెక్టర్ కనిగిరి బాల వెంకటరమణ, బాలయ్య, దేవలూటి శంకర్, నల్లబోతుల శ్రీనివాసులు, ఎస్‌టియు నాయకులు హనుమంతరావు, మాజీ ప్రిన్సిపల్ బాల శంకర్, గాలం కాశయ్య, లక్ష్మీనారాయణ, బత్తిని శ్రీనివాసులు, తుళ్లూరు రమణ, సుబ్రహ్మణ్యం, బొప్పరాజు రమణయ్య, పగడాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జిసిటిఏ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జిసిటిఏ) జిల్లా నూతన కమిటీని ఎన్నిక చేశారు. శుక్రవారం సాయంత్రం, ప్రాథమిక సభ్యుల సమక్షంలో డాక్టర్ ఎన్‌వి శ్రీహరి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా, ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి వ్యవహరించి, నూతన కమిటీని ఎన్నిక చేశారు. జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ ఎం గురుశేఖర్, సెక్రటరీగా కె రవీంద్ర, మహిళా సెక్రటరీగా డాక్టర్ మంజుల భారతి, కోశాధికారిగా డాక్టర్ బి శ్రీకాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన కమిటీ, సభ్యులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 30)**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా పొదిలిలోని పడమటిపాలెం 219వ బూతులో డిసెంబర్ 1వ తారీకు ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్‌లు పంపిణీ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, సచివాలయ సిబ్బంది పెన్షన్‌దారుల ఇంటి వద్దకు వెళ్ళి పెన్షన్‌లను పంపిణీ చేశారు.



## కిరణ్‌కు నివాళులర్పించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 30)**

పొదిలి నగర పంచాయతీలోని నేతపాలెంకు చెందిన పారిశుధ్య కార్మికుడు కసుకుర్తి కిరణ్ (40) గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మనవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శనివారం నేతపాలెంలోని కిరణ్ నివాసానికి చేరుకుని అతడి భౌతిక కాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఘనంగా నివాళులర్పించారు. వారి అంత్యక్రియలకు మట్టి ఖర్చుల నిమిత్తం పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నుండి ఒక 5000 రూపాయలు వారి కుటుంబానికి సహాయం చేయడం జరిగింది. అంతే కాకుండా ఫ్రీజర్ బాక్స్‌ను కూడా ఉచితంగా పంపించారు. ఈ కార్యక్రమంలో మానవత పొదిలి యూనిట్ నుంచి ఛైర్మెన్ మువ్వల పార్థసారథి, కన్వీనర్ కల్లం సుబ్బారెడ్డి,జిల్లా కార్యదర్శి కె యల్లమందా రెడ్డి,అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు, డైరెక్టర్‌లు శ్రావణి వెంకటేశ్వర్లు, గునుపూడి చెంచు సుబ్బారావు, ధర్నాసి రామారావు, కిరణ్మయి, వరికుటి శిరీష, అఖీబ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పన్నులు వసూలు చేయాలి






- కార్పొరేషన్ అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం
- ప్రజలను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు
- అభివృద్ధి కోసమే పన్నులు వసూలు చేస్తున్నాం
- మౌలిక వసతులు సమకూరాలంటే పన్నులు వసూలు చెయ్యడం ముఖ్యం
- సకాలంలో పనులు చెల్లించకపోతే చట్టపరంగా ముందుకు వెళతామని హెచ్చరిక
- కొంత సమయం ఇస్తాం..
- నిర్ణీత సమయంలోపు పన్నులు చెల్లించకపోతే ఇబ్బందులు తప్పవు
- నగరంలో ఇప్పటికే 90 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం
- త్వరలో మరో 100 కెమెరాలు ఏర్పాటు చేస్తాం
- ప్రతి శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి
- పెండింగ్‌లో ఉన్న బిల్డింగ్ అనుమతులను పరిష్కరిస్తాం
- పన్నుల చెల్లింపులు విధానం రాష్ట్రమంతా ఒకేలా ఉంటుంది
- నెల్లూరుకి ప్రత్యేకమేమీ ఉండదు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)**

ప్రజలను ఇబ్బంది పెట్టకుండా... పన్నులను వసూలు చేయాలని మంత్రి పొంగూరు నారాయణ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.. అవసరమైతే గడువు ఇస్తామని.. గడువు లోపు చెల్లించకపోతే చట్ట ప్రకారం ముందుకు వెళతామని ఆయన అన్నారు.. మౌలిక అవసరాల కోసమే పన్నులను వసూలు చేస్తున్నామనే విషయాన్ని అందరూ సూచించారు..శనివారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యకలాపాలపై కార్యాలయ ఆవరణలో మంత్రి నారాయణ, కమిషనర్ సూర్య తేజతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ వివిధ రూపాల్లో పన్నుల వసూలు కొరకు ప్రజలను ఇబ్బంది పెట్టరాదని, అభివృద్ధికి పన్నుల వసూళ్లు అవసరమనే విషయాన్ని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. రాష్ట్రం లోని నగరాలు, పట్టణాల్లోని ప్రజలు పన్నుల ద్వారా చెల్లించే ప్రతి పైసాను తిరిగి వారి మౌలిక అవసరాల కోసమే వినియోగిస్తామన్నారు. అప్పుడే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని, నిజమైన ప్రజాసేవకి అర్థం ఇదేనన్నారు. అదేవిధంగా లేఅవుట్లు, బిల్డింగ్ లకు మున్సిపల్ అనుమతుల నిబంధనలను సరళతరం చేస్తున్నామని, వాటిని కచ్చితంగా పాటించాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెండింగ్లో ఉన్న బిల్డింగ్ అనుమతులను పరిష్కరించాలన్నారు. నెల్లూరు నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే మోడల్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. నగరంలోని అన్ని పార్కులను అందంగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే 37 పార్కులకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళిక అమలులో ఉందన్నారు. అలాగే నగర వీధుల్లో విచ్చలవిడిగా తిరిగే ఆవులను యజమానులు తీసుకెళ్లవలసిందిగా సూచిస్తూ, లేనిచో ప్రభుత్వమే ఇతర ప్రాంతాలకు తరలిస్తుందన్నారు. అలాగే చెత్తను శుద్ధి చేసే వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ రాజమండ్రి తో పాటు నెల్లూరుకు మంజూరైందన్నారు. నగరంలో గుర్తించిన పాట్ హోల్స్ ను వర్షాలు తగ్గాక ఆధునిక టెక్నాలజీతో పూర్తి చేస్తామన్నారు. నగరంలో 90 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ఇంకా అవసరమైన 100 సీసీ కెమెరాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థలో టౌన్ ప్లానింగ్ కు సంబంధించి అనుమతి కొరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుదారులతో నేరుగా సమావేశం నుండే మంత్రి మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు.

ఈ సమావేశంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

### ఆదాల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)**

ఫెంగాల్ తీవ్ర తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరూ ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలందరు తుఫాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎంపీ ఆదాల సూచించారు. తుఫాను సమయంలో తీవ్రమైన పెనుగాలులు ఇచ్చే అవకాశం పిడుగులు పడే ప్రమాదం ఉందన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో పశువుల కాపరులు, రైతులు, అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రకటనలో తెలియజేశారు. తప్పని పరిస్థితిలో అవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి వెళ్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, మాజీ మంత్రి ఆదాల సూచించారు. తీవ్రమైన గాలులు తుఫాను నేపథ్యంలో ఎటువంటి ప్రమాదం సంభవించిన, విపత్కార పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా అధికార యంత్రాంగం కు సమాచారం అందించి అవసరమైన సహాయక చర్యలను పొందాలని ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రజలను కోరారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

## వై పాలెం విలేఖరులకు యాక్సిడెంట్ బీమా పాలసీని అందిస్తా

### ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 30)**

దూర ప్రయాణాలు చేసి వార్తలను సేకరించే క్రమంలో విలేఖరులు ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటువంటి సందర్భాలలో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇలాంటి సందర్భాలలో వారి కుటుంబాలకు అండగా ఉండే విధంగా తన బాధ్యతగా యర్రగొండపాలెం ప్రాంతంలో సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానికల్ మీడియాలో విలేఖరులుగా పని చేస్తున్నటువంటి వారికి ఈ పోస్టల్ వ్యవస్థ ద్వారా యాక్సిడెంట్ బీమా పాలసీని అందిస్తానని, దానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని యర్రగొండపాలెం నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణంలోని అమ్మవారి శాల వద్ద నూతనంగా నిర్మించిన పోస్ట్ ఆఫీస్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గత ఐదేళ్లలో నిర్వీర్యమైన సాగు నీటి సరఫరా

### ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు సాగు నీటి సంఘాల ఎన్నికలు, నోటిఫికేషన్, నిర్వహణపై కూటమి నాయకులతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అయిదేళ్ళ పాలనలో సాగు నీటి వ్యవస్థలకు సరైన కేటాయింపులు లేక నిర్వీర్యమైన సాగు నీటి సరఫరా,మురుగునీటి పారుదల వ్యవస్థలు నిర్వీయమయ్యాయి అన్నారు. సాగు నీటి సంఘాల రద్దు అంటే రైతులు లేని వ్యవసాయం లాంటిదేనన్నారు.సాగు నీటి వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించాలనే ముఖ్యమంత్రి సంకల్పం మేరకు సాగు నీటి సంఘాలకు ఎన్నికలు జరుపుతున్నామన్నారు, కావున అందరూ కష్టపడి అన్ని చోట్ల కూటమి అభ్యర్థులు గెలవాలి నాయకులకు తెలిపారు.ఈ కార్యక్రమం జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతోనే సరి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 30)**

వైసీపీ సానుభూతిపరులు కార్యకర్తలపై నాయకులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ చరిత్రలో నిలిచిందన్నారు. పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ పై అక్రమ కేసు మనవించడంతో శనివారంఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తన అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు..వైసీపీ నాయకుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అయిన సుబ్బారెడ్డి కి సంబందించి గత ప్రభుత్వంలో ఎస్పీఎం ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ సెంటర్ కేటాయించారన్నారు .ఇంకా రెండు సంవత్సరాలు అగ్రిమెంట్ ఉండగా రాజీనామా చేసి కూటమి ప్రభుత్వ నాయకులకు ఇవ్వాలని బెదిరించారని.రాజీనామా చేయకపోవడంతో టీడీపీ నాయకులు వైసీపీ నాయకుడిపై కక్ష్య కట్టి టీడీపీ నాయకులు ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు అనంతరం కేసు విషయమై ఎస్సైతో చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానన్నారు. ఇది ఎలాంటి సిద్ధాంతం, పుల్లలచెరువులో విద్యుత్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఒక షిఫ్ట్ ఆపరేటర్ పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి అక్రమంగా ఆ పోస్టును 15 లక్షలకు అమ్ముకున్నారని అన్నారు. ప్రజలను ఇలాంటి కుట్ర రాజకీయాలతో మోసం చేస్తున్నారన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేక శక్తులు తయారయ్యాయని, రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్నారని ..ప్రజలయొక్క ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు .యర్రగొండపాలెం నియోజకవర్గంలో శాంతిభద్రతలు విఘాతం కలగటం అనేది అందరూ ఖండించాలని కోరారు .ఇదేవిధమైన అక్రమ కేసులు,అక్రమ అరెస్టులు చేస్తే ప్రజా ఉద్యమాలు వచ్చే పరిస్తితి ఏర్పడుతుందన్నారు. ఆయన వెంట స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భోరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో దాదా



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 30)**

కంభం గ్రామపంచాయతీ పరిధిలోని జుమ్మా మసీద్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో పింఛన్ పంపిణీ ఉదయం నుంచి ఇంటింటికి తిరిగి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతర్ షేక్ హుస్సేన్ (దాదా) మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పింఛన్దారుల విషయంలో గొప్ప నిర్ణయాలు తీసుకున్నదని పింఛన్ వస్తు ఏదైనా దురదృష్టవశాత్తు భర్త మరణిస్తే వెంటనే తదుపరి నెలలో భార్యకు పింఛన్ ఇచ్చే విధంగా ఈ సారి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అదేవిధంగా ఏదైనా అనివార్య కారణాలవల్ల పింఛన్ ఒక నెల తీసుకోకుంటే మూడు నెలల వరకు తీసుకునే అవకాశం కూడా కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్త నాయబ్, సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పోగు చిన్న కోటమ్మను పరామర్శించిన నీలం నాగేంద్రం, దారా అంజయ్య

### చిన్న కోటమ్మ పై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలి

### దారా అంజయ్య డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

దర్శి మండలం కొర్లమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పల్లె పోగు చిన్న కోటమ్మ తన కుటుంబ సభ్యులపై రోకలి బండతో దాడి చేసి గాయపరచిన వైసిపి పార్టీ నాయకుడు పెద్దిపోతుల బ్రహ్మారెడ్డి కుమారుడు నానిలను అరెస్టు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న పల్లెపోగు చిన్న కోటమ్మ ను నీలం నాగేంద్రావు మరియు దారా అంజయ్య లు పరామర్శించారు ఈ సందర్భంగా దారా అంజయ్య మాట్లాడుతూ కొర్ల మడుగు గ్రామంలో పెద్ది పోతుల బ్రహ్మారెడ్డి దగ్గర చిన్న కోటమ్మ భర్త ఏలియా గత ఐదు సంవత్సరముల క్రితం వ్యవసాయ ఖర్చుల నిమిత్తం కొంత డబ్బు తీసుకోవడం జరిగినది ఆ డబ్బు రెండు దఫాలుగా వడ్డీతో సహా చెల్లించినప్పటికీ అక్రమ వడ్డీలు వేసి ఇంకా బాకీ ఉన్నారంటూ శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో కొర్లమడుగులోని కేవలం ఐదు కుటుంబాలు మాత్రమే నివసిస్తున్నటువంటి మాదిగ పల్లెకు పెద్దిపోతుల బ్రహ్మారెడ్డి తన కుమారుడు నాని లు ఇద్దరు కలిసి చిన్న కోటమ్మ ఇంటికి వెళ్లి నీ భర్త ఇంకా బాకీ ఉన్నాడు అంటూ ప్రశ్నించగా నా భర్త దర్శి వెల్లినాడు వచ్చిన తర్వాత మాట్లాడండి అని చిన్న కోటమ్మ తన కుమారుడు శ్రీను చెప్పగా ఏందిరా మాకే ఎదురు మాట్లాడుతున్నావు ఈ మాదిగ లంజకి డబ్బులు తీసుకున్నప్పుడు తెలియదా తిరిగి బాకీ ఇవ్వాలని తిట్టగా తిట్టవద్దు అని ప్రశ్నించినందుకు అక్కడే ఉన్నటువంటి రోకలిబండ తీసుకుని బ్రహ్మారెడ్డి చిన్న కోటమ్మ ఛాతిపై బలంగా కొట్టి మణికట్టుపై గాయపరిచగా క్రిందపడిన చిన్నకోటమ్మను బ్రహ్మారెడ్డి తన కుమారుడు నాని ఇద్దరు కలిసి క్రిందపడిన కోటమ్మను విచక్షణ రహితంగా కాళ్లతో బహిరంగంగా అందరూ చూస్తుండగా తన్నినారు. అడ్డువచ్చిన శ్రీనును మరియు గోవిందమ్మ రోశయ్యలను మాదిగ లంజా ముండా కొడకల్లారా మా బాకీ ఇప్పుడే తీర్చాలి లేకపోతే అందరిని తగలబెట్టి చంపేస్తామంటూ బెదిరించినారు. గాయాలతో కిందపడిన చిన్నకోటమను ఆటోలో దర్శి తీసుకెళ్ళుటకు ప్రయత్నించగా ఎవరిని ఆటో తీసుకొని రాకుండా అడ్డగించి భయభ్రాంతులను చేసినారు. కోటమ్మ కొడుకు శ్రీను దర్శి అంబులెన్స్ కు మరియు దర్శి పోలీస్ స్టేషన్కు ఫోన్ చేయగా అంబులెన్స్ తో పాటు దర్శి పోలీస్ వారు మోటార్ సైకిల్ పై వచ్చి బ్రహ్మారెడ్డి నానిల భారి నుండి విడిపించి అంబులెన్స్లో దర్శి ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు. ఈ ఘటనపై శుక్రవారం దర్శి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 304/24 ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదు అయినది ఆ తరువాత అదే రోజు సాయంత్రం దర్శి సిహెచ్‌సి నుండి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఒంగోలు రిమ్స్ లో 216 వార్డులో చికిత్స పొందుతున్నటువంటి పల్లె పోగు చిన్నకోటమ్మను శనివారం మధ్యాహ్నం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య పరామర్శించి చిన్న కోటమ్మపై తన కుటుంబం సభ్యులపై దాడి చేసి గాయపరిచి కులం పేరుతో దూషించి ఆటోలను కూడా రాకుండా అడ్డగించి న వైసిపి నాయకుడు బ్రహ్మారెడ్డి నానిలను వెంటనే అరెస్ట్ చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్‌కు ఫిర్యాదుల వెల్లువ

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం
## ఏపీ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్
## భూ సమస్యలతో పాటు పలు మోసాల పై నేతలకు బాధితులు ఫిర్యాదు





**(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 30)**

శనివారం టీటీడీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు రాష్ట్ర నలుమూలాల నుంచి ఫిర్యాదులుపోటెత్తాయి. బాధితుల నుండి దేవాదాయశాఖ మంత్రి అనంరామనారాయణరెడ్డి, ఏపీ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్ కృష్ణరంగారావు అర్జీలు స్వీకరించారు. పల్నాడు జిల్లా, ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం గ్రామానికి చెందిన పాపగంటి డానియల్ బాబు విజ్ఞప్తి చేస్తూ.. తన కాష్టార్జితంతో కొనుగోలు చేసిన 5 సెంట్ల భూమిని దరువూరి శ్రీనివాసరావు అనే వ్యక్తి భూకబ్జా చేసి తనపై దాడికి ప్రయత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.అన్నమయ్య జిల్లా, వీరబల్లి మండలం, సానిపాయి గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ..పంచాయతీలో ఏటువంటి పనులు చేయకుండా తప్పుడు రికార్డులు సృష్టించి గ్రామపంచాయతీలోని ఆర్థిక సంఘం నిధులు మరియు సాధారణ నిధులను గ్రామ సర్పంచ్ కొంత మంది అధికారులతో కలిసి రూ.70లక్షల ప్రజాధనాన్ని దారి మళ్లించారు. వారి అవినీతిపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

అన్నమయ్య జిల్లా, వీరబల్లి మండలం, సానిపాయి గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ..2019లో దేవాలయంకు (శివాలయం) కేటాయించిన సర్వే నెంబర్లు 669/1 మరియు 699/2 లో ప్రభుత్వం భూమి(గయాల)ని కేటాయించింది. వైసీపీ సర్పంచ్ నేతి ఆంజనేయులు అధికారులతో కుమ్మక్కై ఆ భూమిని 1978లో పట్టా పొందినట్లు దొంగ పట్టా సృష్టించి భూమిని కబ్జా చేశారు..విచారణ చేసి తిరిగి ఆ భూమిని దేవాలయం కట్టుకొనుటకు అనుమతి ఇవ్వాలని విన్నవించుకున్నారు. బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంనకు చెందిన రామచంద్రరావు విజ్ఞప్తి చేస్తూ.. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని వైసీపీ ప్రభుత్వంలో నాకు వస్తున్న వృద్ధాప్య పింఛన్ ను అక్రమంగా ఆపివేశారు.. దయచేసి నా వృద్ధాప్య పింఛన్ ను తిరిగి పునరుద్ధరించాలని ఆయన గ్రీవెన్స్ లో కోరారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, మామిడికుదురు మండలం, ఆదురు గ్రామానికి చెందిన కొల్లు నరసింహారావు వినతి పత్రం ఇస్తూ..గత ఐదేళ్ల వైసీపీ నాయకులు నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టి వేధించారు. వైసీపీ నాయకులపై ఇచ్చిన కంప్లైట్‌ను కనీసం ఎఫ్ఐఆర్‌కూడా నమోదు చేయలేదు..చంద్రబాబుని అరెస్టు చేసిన సమయంలో నాపై బైండ్ ఓవర్ బుక్ ఓపెన్ చేసి ఎస్సై పలుమార్లు మా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టారు. దీనిపై విచారణ జరిపి ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశాడు.

# ఘనంగా స్వర్గీయ పులి వెంకట రమణారెడ్డి 17వ వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 30)**

స్థానిక పీవీఆర్‌పార్కు, కాస్మోపాలిటిక్ క్లబ్‌లో ఘనంగా పులి వెంకట రమణారెడ్డికి నివాళులు అర్పించారు. శనివారం ఆయన 17వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. మాజీ జడ్పీటిసి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు, కాస్మోపలిటిన్ క్లబ్ అధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ పులి రమణారెడ్డి, సతీమణి పులి లక్ష్మి, వారి కుమార్తె, అల్లుడు పులి శాంతి (మున్సిపల్ వైస్ చైర్మన్), ఎస్వీ గోవర్ధన్ రెడ్డి ,పి పద్మ, ఎస్ ఇందిర, దేవకి సుబ్రమణ్యం, (సాయి బాబా దేవస్థానం అధ్యక్షులు), దేవకి రాజీవ్ (కౌన్సిలర్), చెక్క బాలకృష్ణ, ఎంఎస్ఆర్ కాలేజి ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అంబాల సుబ్బారెడ్డి, పులి నాగేంద్ర, రుద్ర, షేక్ సంధాని, ముత్యాల శ్రీను, జానీ, మన్సుర్, కాస్మోపాలాటి క్లబ్ సభ్యులు చీమలమర్రి ప్రసాద్, ముక్కంటి, కోటపాటి మనోహర్, భారత్ గ్యాస్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించి వారిని స్మరించుకున్నారు.

# గత వైసిపి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం

## ఆర్టీసీని అప్పులు ఊబిలోకి నెట్టింది
## నెల్లూరు జోనల్ ఆర్టీసి చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)**

జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన పాలనంత తూతూ మంత్రంగా సాగించాడని అప్పట్లో అభివృద్ధి జరిగింది అంటే కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ప్రజలకు అందాయని అన్నారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి డిఆర్ ఉత్తమ హొటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరి మాట వినకుండా ఆర్టీసీని ఏ విధమైన అభివృద్ధి పరచకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించకుండా నియంతృత్వ పాలన కొనసాగించిన గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని ఆయన ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం బస్సులు కూడా వెళ్లలేని దయనీయమైన స్థితికి రోడ్లను తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. తాను ఆర్టీసీ చైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ అభివృద్ధికి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద నుండి నెల్లూరు జిల్లాలోని మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి నారాయణలతో ఎమ్మెల్యేలతో కలసి అభివృద్ధిపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల అవస్థలు వర్ణణాతీతం. అన్ని శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు లాగానే ఆర్టీసీలో పనిచేసి రిటైర్డ్ ఏ సమయానికి వారికి రావలసిన ప్రాఫిట్స్ పెన్షన్ సమయానికి రాక సంవత్సరాలపాటు కార్యాలయాల చుట్టూ తిరగటం జరిగిందన్నారు. ఇక ముందు అలా లేకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికిప్పుడే అన్ని చేసేస్తానని నేను చెప్పలేనని అన్నారు. క్రమేణ ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను కల్పించే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్, ఓబీసీ మోర్చా, రాష్ట్రా నాయకులు , ముక్కు రాధాకృష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, నవంబర్ 30)**

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని ముడివేముల గ్రామంలో అధికారులతో కలిసి ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింఛన్ దారులకు పింఛన్ అందించారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే మరిన్ని పింఛన్లు మంజూరు చేయిస్తున్నట్లు అలాగే అనర్హులైన వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముడివేముల గ్రామంలోని వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఎరిక్షన్ బాబు గారు, అధికారులు పింఛన్ పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షణ్ముఖ వెలుగు కథనానికి స్పందించిన అధికారులు


బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ప్రాంగణంలో డంపింగ్ ఏర్పాటా..!

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 29)

కంభం పట్టణంలోని కందులాపురం రోడ్డు తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర డంపింగ్ ఏర్పాటు చేశారు అధికారులు. అసలే దోమల బెడద, విష జ్వరాలతో ప్రబలుతున్నా ఇవేమి పట్టనట్టు ప్రవర్తిస్తున్నారని ఇంతకుముందు ఇంటి వద్దకు వాహనం వచ్చి తడిచెత్త పొడిచెత్త తీసుకొని వెళ్ళేవారని ఇప్పుడు ఎక్కడ పడితే అక్కడ డంపింగ్ ఏర్పాటు చేస్తున్నారని సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడి నుంచి డంపింగ్ తీసివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 30)**

కొద్దిరోజుల క్రితం షణ్ముఖ వెలుగు దినపత్రికలో ప్రచురితమైన బిఎస్ఎన్ఎల్ ఆఫీసు ప్రాంగణంలో డంపింగ్ ఏర్పాటా అనే కథనానికి సంబంధిత అధికారులు స్పందించి అక్కడినుండి డంపింగ్ తొలగించారు. స్థానిక ప్రజలు ఒక కిలోమీటర్ పరిధిలో మూడు చోట్లా డంపింగ్ ఏర్పాటు చేశారని స్థానిక విలేకరుల వలన ఒక డంపింగ్ తొలగించారని మిగిలిన రెండు డంపింగ్లు కూడా వెంటనే తొలగించాలని ఇలా ఎక్కడబడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా కుక్కలు, పందులు, దోమల బెడద నుండి రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వెంటనే స్పందించిన అధికారులు మరికొద్ది రోజులలో మిగిలిన రెండు చోట్ల డంపింగులు తీసివేస్తామని సంబంధిత అధికారులు తెలియజేశారు.

# సముద్రతీర ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## జోరు వానలో కొనసాగిన ఎమ్మెల్యే పర్యటన





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 30)**

ఉలవపాడు మండలం పరిధిలోని రామాయపట్నం తీర ప్రాంతంలో శనివారం సాయంత్రం కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు. తుఫాను దృష్ట్యా రామాయపట్నం వద్ద సముద్రం అలల తీవ్రతకు కోతకు గురైన సముద్ర ప్రాంతాన్ని అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు.నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ సందర్భంగా రామాయపట్నం ప్రాంతాల్లో పర్యటించి తుఫాను ప్రభావం వలన తీవ్ర గాలులు పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన దృష్ట్యా పశువుల కాపరులు పొలాల్లో పనిచేసే రైతులు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు వేటకు వెళ్లరాదని సూచించారు.. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు..నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సిబ్బంది మరియు సచివాలయ ఉద్యోగులు గ్రామ సచివాలయం వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అవసరమైన చోట సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉండాలని సచివాలయ ఉద్యోగులకు కూటమి నేతలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో స్థానిక టిడిపి, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రియమైన నేస్తం పోస్టల్ వ్యవస్థ..





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 30)**

ఎన్నో బంధాలు, ఎన్నో అనుభూతులు తీరని వ్యధతో బాధపడుతున్న వారికి, చివరకు సరిహద్దులలో సైనికులకు సైతం మేమున్నామంటూ పోస్టల్ వ్యవస్థ రూపాంతరం చెందిందని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలో 55 లక్షలతో నూతన తపాలా కార్యాలయం నిర్మాణం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం ప్రజల యోగక్షేమాలు తెలిసేది కాదన్నారు. పోస్టల్ వ్యవస్థ రూపాంతరం చెందిన తర్వాత జాబుల ద్వారా వారి యొక్క క్షేమాలు తెలిసేవి అన్నారు. మన అనుబంధం చాలా గొప్పదని, ప్రస్తుతం మెయిల్స్ కొరియర్స్ తాత్కాలికంగా ఉన్న గతంలో మాత్రం పోస్టల్ వ్యవస్థ ద్వారా మన అనుభూతి వర్ణించలేనిది అన్నారు. కాలానుగుణంగా పోస్టల్ వ్యవస్థలో సైతం అనేక సంస్కరణలు వచ్చాయన్నారు. పోస్టల్ వ్యవస్థలో నూతన సంస్కరణల వలన ఆర్థికంగా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి చెందాయి అన్నారు భారతీయ పోస్టల్ వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్దదని మన ప్రాంతంలో నూ తన బ్రాంచ్ ఏర్పాటు అభినందనీయమని ఆయన తెలిపారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులలో అధిక వడ్డీ ఇస్తామంటూ ఆశ చూపుతారని అనేక మోసాలు జరిగిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. పోస్టల్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వానికి అనుగుణంగా ఉంటుందని అవకాశం లేదన్నారు. పోస్ట్ ఆఫీస్ లో పెట్టుబడుల వలన ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ సిబ్బంది ఆయనను అభినందించారు. కార్యక్రమంలో జడ్పిటిసి చేదురి విజయభాస్కర్ ఎంపిపి దొంత కిరణ్ గౌడ్ సర్పంచి రామావత్ అరుణబాయి డివిజన్ పోస్టల్ అధికారులు ఎండి జాఫర్ జి వి శ్రీనివాసరావుతోపాటు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.





## తీరప్రాంతాల్లో పర్యటించిన కొండ్రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)

ఫెంగాల్ తీవ్ర తుఫాను నేపథ్యంలో శనివారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సముద్ర తీర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి ఆయా ప్రాంతాల్లోని ప్రజలను స్వయంగా కలుసుకొని తీవ్ర తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరు కూడా అవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని, ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తీర ప్రాంతంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మూడేళ్ల చిన్నారిపై 60 ఏళ్ల వృద్ధుడు అత్యాచారయత్నం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, నవంబర్ 30)

చిన్నగంజాం మండలం పెద్దగంజాం ఎస్సీ కాలనీలో మూడేళ్ల చిన్నారిపై 60 ఏళ్ల వృద్ధుడు అత్యాచార ప్రయత్నం చేసిన ఘటనపై చినగంజాం పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే ఉపాధి కోసం హైదరాబాదులో భవన నిర్మాణ కార్మికునిగా స్థిరపడిన దాసరి దేవునిదయ కుటుంబం ఈనెల 25వ తేదీన స్వగ్రామం అయిన పెద్దగంజాంలో ఒక శుభకార్యానికి హాజరయ్యారు. 26వ తేదీ ఉదయం ఇంటిముందు ఆడుకుంటున్న మూడేళ్ల చిన్నారిని అదే కుటుంబానికి దగ్గర బంధువు అయిన, చిన్నారికి తాత కూడా అయిన చాట్ల అంజయ్య మాయమాటలు చెప్పి సమీపంలోని పంట కాలువ పక్కన ఉన్న జొన్న చేనులోకి తీసుకువెళ్లి అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు.అదే సమయంలో దారిని వెళుతున్న యువకులు చిన్నారి ఏడుపు గమనించి అంజయ్యకు దేహశుద్ధి చేసే క్రమంలో అంజయ్య తప్పించుకొని పారిపోయాడు. తనపై జరిగిన లైంగిక వేధింపుల గురించి చిన్నారి తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన చినగంజం పోలీసులు చాట్ల అంజయ్యని అదుపులోనికి తీసుకొని పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడల్లో సత్తా చాటిన కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థి



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 30)

శ్రీకాకుళం జిల్లాలోని నైరా వ్యవసాయ కళాశాలలో జరిగిన ముడో విడుత అంతర కళాశాలల క్రీడా పోటీలలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మూడోవ సంవత్సరం చదువుతున్న మునయ్య షాట్‌పుట్‌లో సత్తా చాటి మొదటి స్థానం సాధించారు. మునయ్యకు శ్రీకాకుళం జిల్లా కెవి మహేశ్వరరెడ్డి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో నైరా వ్యవసాయ కళాశాల డీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా నదికి హై అలర్ట్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)

పెన్నా నదికి భారీగా వరద వచ్చేప్రమాదం ఉందని కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో ఆదివారం రాత్రి వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో పెన్నా నదికి వరదల సంభవించునని ఈ విషయంలో జిల్లా అధికారులు అప్రమత్తం ఉండాలని, కేంద్ర ప్రభుత్వం ఆ ప్రకటనలో పేర్కొంది. పెన్నా నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించింది.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

# పేరెంట్స్ అసోసియేషన్ సమావేశం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో నేడు పేరెంట్స్ అసోసియేషన్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ డి కళ్యాణి అధ్యక్షత వహించారు. మీటింగ్ ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాలేజీలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల కోసం చేపట్టిన కార్యక్రమాలు ,వారి భవిష్యత్తు దృష్ట్యా తీసుకోవలసిన చర్యలపై వివరాలు అందించారు. పేరెంట్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ డోలా అనంతలక్ష్మి మాట్లాడుతూ, తల్లిదండ్రుల భాగస్వామ్యం వల్ల విద్యార్థినుల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. మీటింగ్‌లో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు. డాక్టర్ డి కళ్యాణి ముఖ్యంగా ఈ ఏడాది కళాశాల విద్యార్థినులకు అందుబాటులో ఉంచిన ఇంటర్న్‌షిప్ అవకాశాల గురించి వివరించారు. ఈ సంవత్సరం విద్యార్థినులలో 90 శాతం మంది పెయిడ్ ఇంటర్న్‌షిప్ అవకాశాలకు ఎంపిక కావడం కళాశాల విజయానికి సూచికగా పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆమె సూచించారు.ఆ అవకాశం ఇచ్చిన కంపెనీలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతిభావంతులైన విద్యార్థినుల కోసం మరింత మద్దతు అందించవలసిన అవసరాన్ని కంపెనీలకు తెలియజేశారని వివరించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ ఇంటర్న్‌షిప్ అనేది కీలక పాత్ర పోషిస్తుందని, తల్లిదండ్రుల సహకారం అవసరమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినులకు ఈ ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడం ద్వారా వారు తమ రంగంలో పరిశ్రమ అనుభవం పొందగలుగుతారని, వారి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోగలుగుతారని తెలిపారు. విద్యార్థినుల బలమైన పునాది కోసం ఈ అవకాశాలు వినియోగించుకోవాలని సూచించారు. జవహర్ నాలెడ్జ్ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏవి. రాజ్యలక్ష్మి, జె.యన్. సురేష్ కుమార్ కూడా మీటింగ్‌లో మాట్లాడారు. వారు విద్యార్థినుల అభివృద్ధి కోసం కాలేజీ చేస్తున్న కృషిని ప్రశంసించారు.కార్యక్రమం ముగింపులో, విద్యార్థుల భవిష్యత్తు పట్ల శ్రద్ధ చూపుతూ తల్లిదండ్రుల సహకారం నిరంతరం ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మీటింగ్ విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు అందరికీ స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.

## వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జిల సమావేశంలో

# వైసీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్

### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)



నెల్లూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటుగా జిల్లాలోని ఇతర నియోజకవర్గాల ఇన్చార్జిలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. నెల్లూరు నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ మస్తాన్ చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేద ప్రజలకు వైసీపీ నగర నియోజకవర్గ ఇన్ చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నదానం చేశారు. నెల్లూరు కోటమిట్ట షాదీ మంజిల్‌లో వైఎస్ఆర్సిపి నాయకులు అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవడంతో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి కోలుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అబ్దుల్ మస్తాన్ అనారోగ్యం నుంచి కోలుకున్న వెంటనే పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం..వారి సేవా గుణానికి నిదర్శమని తెలిపారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం అబ్దుల్ మస్తాన్ గారికి కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరిముల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైసీపీ నాయకులు షేక్ సిద్దిక్, షేక్ మీరా మొహిద్దీన్, షేక్ మున్వర్, అతహార్ భాయ్, షేక్ యస్దాన్, తదితరులు పాల్గొన్నారు.



## సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

### సీఐ మల్లికార్జునరావు



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 30)

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సీఐ మల్లికార్జునరావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలలో నూతన పోకడలు, గంజాయి, డ్రగ్స్ దుర్వినియోగం, మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, బాల్య వివాహాలు ,రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థి దశలో ఆకర్షణలకు లోనుకాకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ తదితర దురలవాట్లకు బానిసలు కావద్దన్నారు, ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమయస్ఫూర్తితో సక్సెస్ సాధించాలన్నారు, పురాణాలలోని కొన్ని కథలను ఉదహరిస్తూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. బాల్య వివాహాలు బాలికల భవితకు గొడ్డలిపెట్టులాంటివని, అవి బాలికల ఆరోగ్యంతో బాటు వారి ఆశలను,ఆశయాలను హరిస్తాయని, బాల్య వివాహాల దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. చిన్నారులకు బ్రతుకు పాఠాలను వివరిస్తూ పుస్తక పఠనంతో జీవిత పాఠాలను సమన్వయం చేసుకుని సాగిపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు బి మాల్యాద్రి, సీఆర్పి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలే అడిగి సభ్యత్వాలు తీసుకుంటుండం సంతోషంగా ఉంది



మంత్రి పొంగూరు నారాయణ
మంత్రి క్యాంపు కార్యాలయంలో
డివిజన్ అధ్యక్షులు, ముఖ్యనేతలతో మంత్రి నారాయణ సమీక్ష
డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు తెలుసుకుంటున్న మంత్రి
పలు డివిజన్లలో ఉన్న సమస్యలపై ఆరా
సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చెయ్యాలని అదేశం
ప్రజలు అడిగి మరీ సభ్యత్వాలు తీసుకుంటూ ఉండటం సంతోషంగా ఉందని వెల్లడి
సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రమాదం జరిగితే భీమా ఉంటుందని తెలిపిన మంత్రి
కార్యకర్తల సంక్షేమానికి సీఎం చంద్రబాబు,
మంత్రి నారాలోకేష్ మొదటి ప్రాధాన్యత ఇస్తారని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తారని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చెయ్యాలన్న ఆయన డివిజన్ అధ్యక్షులతో సమావేశమయ్యారు. మొదట డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. డివిజన్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. నెల్లూరును స్మార్ట్ సిటీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అధ్యక్షులతో చర్చించారు. ప్రజలే అడిగి మరీ సభ్యత్వాలు చేయించుకుంటున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు. సభ్యత్వాలు తీసుకోవడం ద్వారా కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఏమైనా ప్రమాదం జరిగితే పార్టీ తరపున భీమా వర్తిస్తుందని వెల్లడించారు. సభ్యత్వాల్లో స్పీడ్ పెంచాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ మాది జెడ్పిటిసి విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, ముఖ్యనేతలు హాజరయ్యారు.

## విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయి

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**బదిలీ పై వెళ్తున్న ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ కి ఘనమైన ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీసులు**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

జిల్లా పోలీస్‌శాఖ ఎఆర్ విభాగంలో విశిష్ట సేవలు అందించి సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతికి బదిలీ అవుతున్న ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్‌కి పోలీస్ కల్యాణ మండపంలో జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. డిఎస్పీకి జిల్లా ఎస్పీ శాలువ కప్పి సన్మానంచి జ్ఞాపకలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి డీఎస్పీ పరిపాలన అంశాలపై అన్ని విధాలుగా తనకు సహాయ, సహకారాలు అందించారన్నారు. ఎలక్షన్ సమయంలో, బందోబస్తు, నేర నియంత్రణలో డి.ఎస్.పి గా అందించిన సేవలు అభినందనీయమని, విధి నిర్వహణలో ఎంతో అంకిత భావంతో పని చేశారని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చాలా సమయస్ఫూర్తితో వ్యవహరించారని కొనియాడారు. బదిలీపై వెళ్లిన జిల్లాలో కూడా మెరుగైన సేవలు అందిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ట పెంచాలని, వృత్తిజీవితంలో మరిన్ని పదోన్నతులు, పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఎస్ఐలు, ఎఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కందుల



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను శనివారం మాజీ జడ్పీటిసి సభ్యులు, పోల్ మేనేజ్మెంట్ సభ్యులు కందుల రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురంలో లా అండ్ ఆర్డర్ పై దృష్టి పెట్టాలని కోరారు. ప్రజల సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# పారదర్శకంగా కౌన్సిలింగ్

**పోలీసు సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా**

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

పోలీస్ సిబ్బంది బదిలీలలో భాగంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేస్తుకున్న ఏ ఎస్ఐ స్థాయి సిబ్బంది నుండి కానిస్టేబుల్ వరకు మొత్తం 195 మందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ బదిలీల చేశారు. శనివారం పోలీస్ కల్యాణ మండపంలో సిబ్బంది బదిలీల కోసం ఎస్పీ గారు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించారు. సీనియార్టీ ఆధారంగా వరుసగా ఒక్కొక్కరూ పిలిచి ఐదు సంవత్సరాలు సర్కిల్ పరిధిలో కాకుండా నేటివ్ ప్లేస్ కాకుండా పనిచేసిన పోలీస్ స్టేషన్‌లో కాకుండా మిగిలిన పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఖాళీలను ప్రత్యక్షంగా స్క్రీన్ పై చూపి వాటిలో వారు కోరుకున్న చోటికి బదిలీ చేశారు. సాంకేతికత ఉపయోగించి కౌన్సిలింగ్ ప్రారంభానికి ముందు ప్రతి ఒక్క సిబ్బందికి వారి సర్వీస్ వివరాలు తెలియజేసి, జరగబోయే కౌన్సిలింగ్ గురించి వివరించడం జరిగింది. కౌన్సిలింగ్ జరిగే సమయంలో సిబ్బందికి ఎదురుగా ఒక వైపు పోలీస్ స్టేషన్ లో ఉన్న ఖాళీల వివరాలు, రెండోవైపు స్క్రీన్ పై అతని సర్వే వివరాలు మరియు ఎప్పటికప్పుడు వారు కోరుకున్న పోస్టింగ్ ప్రదర్శన అయ్యే విధంగా ఏర్పాటు చేయడమైనది. ఈ అర్హతలతో ఉన్న సిబ్బందిని బదిలీ చేస్తూ అక్కడికక్కడే బదిలీ ఉత్తర్వు, డిఓ ప్రతిని సిబ్బంది చేతికి అందజేయడం విశేషం. ఈ విధానంపై సిబ్బంది అందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకే చోట ఐదు సంవత్సరాల పాటు విధులు నిర్వహించడం వలన అక్కడ నుండి వేరే చోటకి వెళ్ళడం కొందరికి బాధగా ఉన్నా మరికొందరికి ఎంతో ఉత్సాహాన్ని, నూతన బాధ్యతలను పెంచుతాయని, నిర్వర్తించే వీధుల్లో పోలీస్ శాఖ యొక్క ప్రతిష్ట పెంపొందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ కె నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ దేవ ప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణ, ఏఓ రామ్మోహనరావు, ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కులు కలిగి ఉన్న తమ స్థలంను ఆక్రమదారుల నుంచి కాపాడాలి

**జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**గునుకుల కిషోర్‌కి కలువాయి మండలం భాదితుల విజ్ఞప్తి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)**

కలువాయి మండలంలో గత ఏడేళ్లుగా నివాసితులు అక్రమ ఆక్రమణదారుల వేధింపులకు గురవుతున్నారు. దశాబ్దాల క్రితం ప్రభుత్వం నివాసితులు ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల భూమిని కొంతమంది అక్రమార్కులు వైఎస్సార్‌సీపీ నేతల సహకారంతో అక్రమంగా స్వాధీనం చేసుకున్నారు. మండల రెవెన్యూ అధికారి, సబ్ ఇన్స్‌పెక్టర్‌లను న్యాయం కోసం అనేకసార్లు కలిసినా ,బాధితులకు ఎటువంటి పరిష్కారం లభించలేదు. బాధిత వ్యక్తులు తమ పరిస్థితిని వివరిస్తూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రత్యేకించి ఇప్పటికే కోర్టు భూసమస్యపై నోటీసులు జారీ చేసినా చర్యలు లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయినప్పటికీ, ఆక్రమణదారులు కోర్టు తీర్పును బేఖాతరు చేస్తూనే ఉన్నారు. ఈ విషయం పై గునుకుల కిషోర్ స్పందిస్తూ స్థానిక మండల రెవెన్యూ అధికారికి ఫోన్ చేసి కోర్టు తీర్పును బేఖాతరు చేస్తున్న ఆక్రమణదారులపై తక్షణమే రెవెన్యూ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక కలువాయి మండల నాయకుడు మనోహర్‌తో కలిసి వచ్చిన బాధితులకు జనసేన పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తమ భూమిని అక్రమార్కుల నుంచి కాపాడి తమకు సరైన న్యాయం జరిగే వరకు పార్టీ జిల్లా నాయకులు తమకు అండగా ఉంటారని హామీ ఇచ్చారు.





# రామాయపట్నంలో రెడ్డిపాలెం

**ఆవాస ప్రాంత నందు గృహంలో**

**కరెంటు షార్ట్ సర్క్యూట్**





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 30)**

మండలపరిధిలోని రామాయపట్నం గ్రామ పంచాయతీరెడ్డి పాలెం ఆవాస ప్రాంతం నందు పెల్లేటి వెంకట కృష్ణారెడ్డి ఇల్లు దగ్గర కరెంట్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంటిలో ఉన్న ఫ్రిడ్జ్ పేలడంతో ఒక్క సారిగా మంటలతో ఇల్లు మొత్తం మంటలతో దగ్ధమైంది. ఇంట్లో ఉన్నటువంటి మంచాలు వంట సామాగ్రి, అన్ని రకాల వస్తువులు కాలిపోవడం జరిగింది. రేకులతో సహా పగిలిపోవడం జరిగింది. సమాచారం అందడంతో వెను వెంటనే స్థానిక వీఆర్వో ప్రభాకర్‌రావు ఆ కుటుంబాన్ని సందర్శించి సమాచారాన్ని ఉలవపాడు తహసిల్దార్ వి లావణ్యకు రిపోర్టు పంపారు.

# ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వం

**అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం**



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 30)**

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసి మండల ప్రత్యేకాధికారి జిల్లా అటవీశాఖ అధికారి ఎల్ భీమయ్య మరియు అద్దంకి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ కట్టుబడి ఇంటి వద్దనే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, సమర్థవంతమైన పరిపాలన నాయకుడు ఉంటే సంక్షేమ పథకాలు అమలు తీరుకు పింఛన్లు పంపిణీ ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. కరిముల్లా మాట్లాడుతూ ఇది ప్రజల సంక్షేమ ప్రభుత్వమని రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను సగర్వంగా నిర్వహిస్తోందని. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి మాసం నుంచే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రతినెలా ఒకటో తేదీన పంపిణీ చేస్తున్నామని అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ప్రభుత్వం నవంబర్ 30 నే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి, సంక్షేమ శాఖ అధికారి బుర్ల అంకారావు, స్థానిక తెదేపా నేతలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరులో ఎడతెరపిలేని వర్షం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)**

పెంగిన్ తుఫాను ప్రభావంతో నెల్లూరు జిల్లాలో ఎడతెరిపి లేకుండా శనివారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. వర్షం కారణంగా పలు ప్రాంతాలలో ముఖ్యంగా నెల్లూరు పట్టణంలో వర్షపు నీరు రోడ్డు పైకి చేరుకునింది. కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు ప్రజలను అధికార సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తం చేశారు. ఈ తుఫాను కారై కల్–మహాబలిపురం మధ్యన తీరం దాటే అవకాశం ఉందని జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నారు.

దీని ప్రభావంతో నెల్లూరు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ హెచ్చరిస్తున్నారు.

# జోరు వానలో సైతం ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ

**జనసేన నాయకురాలు గునుకుల విజయలక్ష్మి**

**నెల్లూరు సిటీ 16వ డివిజన్ గుర్రాల మడుగు సంఘం**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)**

పేదలకు అందాల్సిన కోట్ల రూపాయల రేషన్ బియ్యం అలవాటైన అధికారుల వైఖరితో దేశం మరలి పోతుంటే ఇది దేశద్రోహమేనని ఆపిన నాయకుడు పవన్ కళ్యాణ్, అవినీతి రహిత సమాజం కోసం శ్రమిస్తున్నారని జనసేన నాయకురాలు గునుకుల విజయలక్ష్మి అన్నారు. అర్హులైన పేదలకు ఇల్లు ఇస్తూ స్వయం ఉపాధి కింద ప్రభుత్వ సహకారంతో దుకాణాలు ఇప్పించి ఎవరి కాళ్ల మీద వారు నిలబడేటట్లు చేస్తున్న మంత్రి పొంగూరు నారాయణ అభివృద్ధికి రోల్ మోడల్‌గా నెల్లూరు సిటీని తయారుచేస్తారు అనడంలో సందేహం లేదన్నారు. మహిళా సాధికారతకు మారుపేరు పొంగూరి రమాదేవి సిటీలోని మహిళలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారిని కుటుంబ సభ్యులు వారికి చూసుకుంటున్నారు. వారి నాయకత్వం మాకు అందరికీ ఆదర్శమన్నారు. అభివృద్ధి సాధిస్తే పేదరికం అధికమించి రాష్ట్ర ప్రగతి సాధించగలం ఇదే కూటమి లక్ష్యంమన్నారు. జనసేన నాయకురాలు



విజయలక్ష్మి గునుకుల మాట్లాడుతూ డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే శనివారం ఉదయం 7 గంటలకు నెల్లూరు మున్సిపల్ శాఖ మంత్రి,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ, వారి సతీమణి తెలుగుదేశం నాయకురాలు రమాదేవిసూచనతో16 డివిజన్,గుర్రాల మడుగు సంఘంలో జనసేన వీర మహిళ గునుకుల విజయలక్ష్మి పింఛన్లు పంపిణీ చేసారు. సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి పింఛన్ అందజేసి మనది మంచి ప్రభుత్వం... మాటకి కట్టుబడి సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్న వైనాన్ని వారికి వివరించారు. అర్హులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందాయా లేదా సరిచూసుకోవాలని,ఏదైనా ఇబ్బంది ఉంటే తెలపాలని కోరారు. ఇల్లు లేని వారికి నారాయణఆధ్వర్యంలో కొత్తగా అప్లై చేసుకునేందుకు అలాగే స్థలం గల వారికి ఇంటి లోన్లు అప్లై చేసుకునే విధానాన్ని కూడా వారికి వివరించారు. గత వైసిపి ప్రభుత్వాలు రేషన్ కార్డులు విషయం లో నిర్లక్ష్యం చేసారో వారిలో అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డు అప్లై చేసుకునే అవకాశాన్ని కూడా మన ప్రభుత్వం కలుగ చేసిందని వారికి వివరించారు. డివిజన్లో ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏదైనా సమస్య వస్తే తనకు స్వయంగా కాల్ చేస్తే పరిష్కారానికి పరిష్కార మార్గాలను చూపిస్తానని తెలిపారు. ప్రజలందరి మద్దతుతో కూటమి ప్రభుత్వం నెల్లూరు సిటీ పొంగూరు నారాయణ అత్యధిక మెజారిటీతో గెలిచారని రానున్న రోజుల్లో ప్రజల మద్దతు అలాగే కొనసాగాలని కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ విజయలక్ష్మి తెలుగుదేశం నాయకురాలు లక్ష్మీకుమారి, జనసేన సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, కార్పొరేషన్ సెక్రటరీ హేమచంద్ర యాదవ్, యాసిన్, షేక్ షబ్బీర్, ఫిరోజ్, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## డిసెంబర్ 1న స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 30)**

డిసెంబర్ 1 తేదీన స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని పీవీఆర్‌గ్రౌండ్స్‌లో కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, యువ నాయకులు మాగుంట నిఖిల్ రెడ్డి, నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, తాతా ప్రసాద్, పలువురు నాయకులు, మాగుంట అభిమానులు.

## గంజాయి, ఆల్కహాల్, సైబర్ నేరాల పై అవగాహన కల్పించిన ఎస్ఐ





**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 30)**

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని కృపామృత హై స్కూలు విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆల్కహాల్, గంజాయి, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. కంభం పోలీసులు. ఈ సందర్భంగా ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని, ఈజీ మనీ పేరిట విద్యార్థులకు డబ్బు ఆశ చూపించి అనేక రకాలుగా మోసం చేస్తున్నారన్నారు. ఇలాంటి సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని అందరూ చక్కగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకునిరావాలన్నారు. అలాగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, విద్యార్థినులు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లూరి గోవిందయ్య పెద్ద కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 30)**

మండలంలోని మారెళ్ళ గుంటపాలెం గ్రామంలో నల్లూరి గోవిందయ్య పెద్ద కర్మ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, నల్లూరి శ్రీనివాసరావు, మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ కాకి శైలజ, గట్టినేని అయ్యన్న, పోతినేని శ్రీనివాసరావు, ఉప్పుగుండూరి నాగేశ్వరావు, మందపల్లి శ్రీనివాసరావు , దుగ్గినేని నరసింహారావు, ముప్ప రవి, గడ్డం రావు, రామకృష్ణ, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల గురించి, న్యూడ్ వీడియో కాల్

## స్కామ్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్‌ను కోరిన జనసేన నేతలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 30)**

సైబర్ నేరాల గురించి, న్యూడ్ వీడియో కాల్ స్కామ్స్‌గురించి త్వరలో నెల్లూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ను జనసేన నాయకలు కోరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే సైబర్ నేరాలు, న్యూడ్ వీడియో కాల్ మోసాలపై డిసెంబర్ మొదటి వారంలో నిర్వహించబోయే అవగాహన కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. సైబర్ నేరాల ద్వారా రోజు, రోజుకి పెరుగుతున్న ప్రమాదాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా న్యూడ్ వీడియో కాల్ మోసాలు బాధితులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మోసగాళ్ల డిమాండ్లకు బాధితులు భయంతో లొంగిపోతున్న పరిస్థితి ఉందని, కొంత మంది యువకులు అయితే ఈ డిమాండ్లను తీర్చడానికి తల్లితండ్రులకు తెలియకుండా తమ ఇళ్లలోని విలువైన వస్తువులను దొంగిలించి అమ్మి మోసగాళ్లకు డబ్బులు కడుతున్నారు. ఇంకొంత మంది అయితే అక్రమ పనులు చేస్తూ వచ్చిన సొమ్మును మోసగాళ్లకు ఇస్తూ వీరు కూడా నేరస్థులుగా తయారవుతున్నారని అన్నారు. ప్రజలకు ఇలాంటి నేరాలను గుర్తించడంపై,వాటిని నివారించడంపై ఒక అవగాహన కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, యువత ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, బాధితుల ఫిర్యాదులను గోప్యంగా ఉంచుతామని, వారికి భద్రత కల్పిస్తామని హామీ ఇస్తూ చేసిన ప్రకటనను కిషోర్ అభినందించారు. కిషోర్ మాట్లాడుతూ కలువాయి మండలంలో ఉపాధి హామీ పథకంలో కొన్ని అవకతవకలు జరిగాయని, పథకానికి అర్హత లేని వారు, మృతులు, పక్షవాతంతో బాధపడుతున్న వారు, అంగన్వాడీ కార్మికులు వంటి వారు లబ్ధిదారులుగా నమోదు చేయబడినట్లు తెలిపారు. వీటిపైన విచారణ చేయాలని కోరారు. కోవూరు చంద్రశేఖరపురం గురుకుల పాఠశాలలో నీటి శుద్ధి యంత్రానికి చిన్న చిన్న మరమ్మతులు చేస్తే విద్యార్థుల దాహార్తిని తీర్చవచ్చని కిషోర్ తెలిపారు. పాఠశాల పరిసరాల్లో శుభ్రతలేమి ఉందని , పాఠశాల పరిసరాలను శుభ్రపరిచేందుకు,శౌచాలయాలను పునరుద్ధరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంతకు ముందు ప్రజల ద్వారా వచ్చిన కొన్ని సమస్యలను కలెక్టర్ త్వరితగతిన పరిష్కరించినందుకు కిషోర్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా మహిళల స్వయం సహాయ సంఘాలకు సంబంధించిన సమస్యలను సమర్థంగా పరిష్కరించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలా నాయకులు మరియు అధికారులు కలిసి పనిచేసినప్పుడు సమాజానికి మంచి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఇలాంటి మోసాలకు గురైన వారు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, వారికి భద్రతతో పాటు న్యాయం అందించబడుతుందని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు,మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, యాసిన్, జనార్దన్, పవన్, శరవణ, కృష్ణారెడ్డి, షేక్ షబ్బీర్, ఫిరోజ్, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ నూతన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన



**(షణ్ముఖ వెలుగు, చిలకలూరిపేట, నవంబర్ 30)**

చిలకలూరిపేట ముఖ్య డాక్ ఘర్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరయ్యారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వెనక పోస్టల్ శాఖ సొంత స్థలంలో శనివారం ఉదయం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ ఏర్పాటుచేసిన శిలాఫలకాలను వారు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక నన్నపనేని వెంకటరత్నం కళ్యాణ మండపం నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొని పోస్టల్ సేవలను కొనియాడారు. నరసరావుపేట పోస్టల్ సూపరిండెంట్ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో పోస్టల్ శాఖ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ కె ప్రకాష్ , పోస్ట్ మాస్టర్ జనరల్ విజయవాడ రీజియన్ డి ఎస్ వి ఆర్ మూర్తి, డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ కె సంతోష్ నేత, విశిష్ట అతిథులు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ హరి బాబు, మున్సిపల్ చైర్మన్ రఫ్ఫాని, 22వ వార్డు కౌన్సిలర్ కంచర్ల కరుణ, జన సేన పార్టీ నాయకులు రాజా రమేష్, బిజెపి పార్టీ నాయకులు తాడిపర్తి జయరామిరెడ్డి పాల్గొన్నారు. చిలకలూరిపేట ముఖ్య డాక్ ఘర్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ బృందం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏజెంట్లు నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

## పింఛన్‌మ పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయకుమార్



**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 30)**

మండలంలోని మారెళ్ళగుంటపాలెం గ్రామంలో ఎన్టీఆర్ సామజిక భద్రత భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో లబ్ధిదారులకు 4,000 వేల రూపాయల పెన్షన్‌ను సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక రోజు ముందుగానే పెన్షన్ ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లూరి రామచంద్రయ్య , నల్లూరి శ్రీను, మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కాకి శైలజ, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాక్వెల్ స్కూల్ వార్షిక ఆర్ట్ ఎక్స్‌పో 2024





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, నవంబర్ 30)**



రాక్వెల్ స్కూల్, మార్కాపూర్, 2024 సంవత్సరానికి సంబంధించి వార్షిక ఆర్ట్ ఎక్స్‌పో, మాసిక సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిఐ పి సుబ్బరావు హాజరయ్యారు. గౌరవ అతిథిగా అంకమరావు (ఎస్.ఐ, మార్కాపూర్ రూరల్) పాల్గొన్నారు. రాక్వెల్ స్కూల్ డైరెక్టర్ వెన్న నాగర్జునరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాక్వెల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విద్యార్థుల కళాత్మకతను ప్రదర్శించే ఆర్ట్ ఎక్సపో నిర్వహించారు, అందులో వివిధ కళలు, చిత్రాలు, శిల్పాలు, చేతి పని పనులు ప్రదర్శించబడ్డాయి. విద్యార్థుల సృజనాత్మకతను చూపించడానికి ఈ కార్యక్రమం ఒక గొప్ప వేదికగా నిలిచింది. ఈ ఆర్ట్ ఎక్స్‌పోను చూసిన పేరెంట్స్ ఎంతో ఆనందించారు. వారు తమ పిల్లల కళాత్మక ప్రతిభను చూసి ఎంతో గర్వపడటంతో పాటు, ఈ ప్రయత్నానికి మద్దతు ఇచ్చారు. అలాగే, స్కూల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మాసిక సన్మాన కార్యక్రమంలో స్కూల్ లోని వివిధ రంగాలలో ప్రదర్శనలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులను సన్మానించారు. వారు తమ సహజ నైపుణ్యాలతో స్కూల్ కు గౌరవం తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ టీచర్ కిశోర్‌ని ముఖ్య అతిథి, డైరెక్టర్, ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన విద్యార్థుల కళాత్మక అభివృద్ధికి చేసిన మార్గదర్శకతకు అభినందనల పంచారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది, అలాగే విద్యార్థులకు వారి పట్ల ప్రేమాభివృద్ధి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపే ఈ కార్యక్రమం స్కూల్ కమ్యూనిటీకి మరింత ఉత్తేజం అందించింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వారి కుటుంబ ఉత్సాహాన్ని కలిగించింది.